స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ వ్యవసాయ విధానాలపై బీహార్ ఆసక్తి

• ఆయిల్‌పామ్‌పై బిహార్.. మకానాపై తెలంగాణ ఆసక్తి • సాంకేతికత, పంటల వైవిధ్యీకరణపై ఇరురాష్ట్రాల మంత్రుల చర్చ • రైతు సంక్షేమానికి రూ.1.50 లక్షల కోట్ల వ్యయం: మంత్రి తుమ్మల • అర్బన్ ఫార్మింగ్, మిద్దె పంటలను ప్రోత్సహించాలి

2 లో..

యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 85 | గురువారం, 13 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00

YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 85 | THURSDAY, AUGUST 13, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00

కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌పై హైకోర్టు స్టే

• ఆ పథకాలకు చట్టబద్ధత లేదంటూ పిటిషన్ • గత విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశం • స్టే విధిస్తూ విచారణను 4 వారాలకు వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్ట్ 12 (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు స్టే విధించింది. తదుపరి విచారణ వరకు ఈ పథకం కింద ఎలాంటి చెక్కులు మంజూరు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ వ్యాజ్యంపై గత విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. మిగతా 2లో..

గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించండి

• ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనన్ని ఎక్కువ జలాలు ఎత్తిపోయాలి • సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టుల్లో ఎన్‌డిఎస్‌ఏ సూచనలు పాటించాలి • పరిహారం, పునరావాసం చెల్లింపులు వేగవంతం చేయండి • నీటి పారుదల శాఖ సమీక్షలో అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం

హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్ట్ 12 (వార్త వేదిక సూర్య):

గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోయాలని దిశానిర్దేశం చేశారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో నీటిపారుదల శాఖపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలని సీఎం ఆదేశించారు. మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. దేవాదుల నుంచి 9 పంపులతో ఎత్తిపోతల చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల్లో చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. ప్రాజెక్టుల కింద పెండింగ్‌లో ఉన్న పరిహారం, పునరావాస చెల్లింపులు వేగవంతం చేయాలని సూచించారు. ముంపు గ్రామాలపై అధికారులు క్షేత్రస్థాయి వాస్తవ నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ మిగతా 2లో..

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణం

• నేడు కేపీహెచ్‌బీ కాలనీలో భూమిపూజ చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి • ఇళ్ల దరఖాస్తులకు ఈ నెల 15 వరకు గడువు

2 లో..

బీచ్‌శాండ్ మినరల్స్‌కు మరింత ప్రాధాన్యం

• అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీతో సీఎం చంద్రబాబు • శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యం • చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిని ఉపేక్షించరాదు • శాంతిభద్రతలపై సమీక్షలో సీఎం ఆదేశాలు

అమరావతి, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):

బీచ్‌శాండ్ మినరల్స్‌కు మరింత ప్రాధాన్యమిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశ, రాష్ట్రాభివృద్ధికి ఉపకరించేలా రేర్ ఎర్త్ మినరల్స్ అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్ ఎండీ కరణ్ అదానీ నేతృత్వంలోని బృందంతో సీఎం చంద్రబాబు బుధవారం రాష్ట్ర సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించారు. రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి రాకుండా రాష్ట్రంలోనే విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి ప్రాధాన్యమివ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఇందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. శ్రీకాకుళం జిల్లాలో రూ.16 వేల కోట్ల పెట్టుబడితో అదానీ గ్రూప్ టైటానియం ఎలాంట్‌ను ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. బీచ్ శాండ్ మైనింగ్ ద్వారా ఏయే ఉత్పత్తులు వస్తాయో.. వాటిని ఏయే రంగాల్లో వినియోగిస్తారని సీఎం చంద్రబాబు ఆదానీ సంస్థ ప్రతినిధులను అడిగారు. వాటికి ఉన్న డిమాండ్ ఆధారంగా ఆయా అంశాల గురించి మిగతా 2లో..

ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో యువతకు ప్రోత్సాహం ఇవ్వాలి

• అవసరమైన శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడి • సీఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్ పి.రాజేష్ పుష్కర్ భేటీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ 'ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ పి.రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే మిగతా 2లో..

డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు

• మిల్లర్ల బ్లాక్‌మెయిల్‌ను ఎట్టి పరిస్థితిలో సహించం • డిఫాల్టర్ల మిల్లులను మహిళలకు అప్పగించాలి • పౌరసరఫరాల శాఖ సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం మిగతా 2లో..

తెలంగాణకు 11.56 లక్షల ఇండ్లు కేటాయించండి

• ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వండి • కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు రాష్ట్ర మంత్రి పొంగులేటి వినతి

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద తెలంగాణ రాష్ట్రానికి సమగ్ర ప్రాతిపదికన ఒకేసారి 11,56,915 ఇళ్లను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాసిన లేఖను ఈ సందర్భంగా పొంగులేటి మిగతా 2లో..

మన వారసత్వంతో ఏనుగులు భాగస్వామ్యం

ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా పవన్ పోస్ట్

అమరావతి, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):

ఏనుగుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా సోషల్ విడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందిస్తూ.. ఏనుగుల ఆవాసాలు, కారిడార్ల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఏనుగు కేవలం అడవిలో జీవి మాత్రమే కాదని, పర్యావరణ సమతులత్యకు ప్రతీక అన్నారు. భారతదేశ వారసత్వం లో ఏనుగులు అంతర్భాగమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కుంకీ ఏనుగులు, హనుమాన్ చౌరవతో వన్యప్రాణుల రక్షణ రక్షణను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తామని పవన్ వెల్లడించారు. శిక్షణ పొందిన సిబ్బంది, రెస్పూ మౌలిక వసతులు, సాంకేతికతతో వేగవంతంగా స్పందించే వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సురక్షిత సమాజాలు, రక్షిత అడవులు, ఏనుగులకు సురక్షిత ఆవాసాలే లక్ష్యమని స్పష్టం చేశారు. ఏనుగులను కాపాడాలి.. అడవులను రక్షించాలి.. భవిష్యత్తు ను భద్రపరచాలి అంటూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

'టెస్సెరాక్ట్'పై అసత్యాలు

• ఆ కంపెనీకి కేటాయించిన భూమి విలువ రూ.7.5 కోట్లే • ఏ లెక్క ప్రకారం అది రూ.200 కోట్లు అవుతుందో కేటీఆర్ చెప్పాలి • మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ నీటి వాటా విషయంలో ఎక్కడా రాజీపడబోమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నీటి వాటాల్లో తెలంగాణకు గత బీఆరఎస్ ప్రభుత్వం తీవ్ర నష్టం చేసిందని విమర్శించారు. బుధవారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. జీఆర ఎంబీ సమావేశానికి హాజరవుతామని తెలిపారు. నీటీ వాటాపై బలంగా కొట్లాడుతామని పేర్కొన్నారు. అసత్యాలతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారంటూ బీఆరఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మండిపడ్డారు. కేసీఆర్ ఫాం హౌస్‌లో పండిన వరికి వచ్చిన ధర ఎంతో చెప్పాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. తాము కోటిన్నర రూపాయిలకు ఇచ్చిన భూమిని బీఆరఎస్ ప్రభుత్వం రూ.90లక్షలకే ఇచ్చిందని గుర్తు చేశారు. నిబంధనల మేరకే భూ కేటాయింపులు జరిగాయని మిగతా 2లో..

భూకుంభకోణం నిజం

• మేం టీహబ్ తెస్తే.. వారు అనుముల హబ్స్‌తో దోపిడీ • రూ.లక్ష భూమికి రూ.200 కోట్లు పొందిన ఇన్నోవేటర్ • సీఎం సోదరుడిపై మరోమారు 'ఎక్స్' వేదికగా కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులు భూకుంభకోణాలకు పాల్పడుతున్నారని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాలని ఎద్దేవా చేశారు. నిజమైన స్టార్టప్‌లు ఎదగాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కాలని తాము కష్టపడి టి హబ్‌ను 'ను నిర్మిస్తే... సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం తన కుటుంబ ప్రయోజనాల కోసం 'అనుముల హబ్స్' ఏర్పాటు చేయడంలో బిజీగా ఉన్నారని విమర్శించారు. ఇది ఫ్యామిలీ'రన్.. ఫ్యామిలీ'డైవ్.. జీరో ఇన్నోవేషన్.. జీరో ఎంఎ'లాTస్ స్కామ్ అంటూ ఆరోపించారు. అనుముల సోదరుల్లో ఒకరైతే చాలు.. ఎటువంటి ప్రశ్నలు లేకుండా వందల కోట్లు విలువైన భూములు దక్కించుకోవచ్చంటూ సెటైర్ విసిరారు. 'సున్నా పెట్టుబడితో మిగతా 2లో..

తెలంగాణలో పెరిగిన పోలింగ్ కేంద్రాలు

• కుటుంబసభ్యులందరూ ఒకే చోట ఓటు వేసేలా మార్పులు • పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ఎన్నికల కమిషన్ ఆమోదం • రాష్ట్రవ్యాప్తంగా 36,353 పోలింగ్ కేంద్రాలు ఖరారు

హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్ట్ 12 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్రంలో పోలింగ్ కేంద్రాలు 36,353కు పెరిగాయి. పోలింగ్ బూత్‌ల రేషనలైజేషన్‌ను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆమోదించింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 35,985 పోలింగ్ ఉన్నాయి. ఎస్ఐఆర్‌తో పాటు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ కూడా జరిగింది. ఒక కుటుంబంలోని సభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా మార్పులు, చేర్పులు చేశారు. వివిధ జిల్లాల్లో 551 పోలింగ్ మిగతా 2లో..

www.vaarthavedikasurya.com వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 85
గురువారం 13 ఆగస్టు, 2026

‘టెస్సెరాక్ట్’పై కెటిఆర్ అసత్యాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన వివరించారు. 5 ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పారు. కేటీఆర్ చెబుతున్న రూ. 200 కోట్లు ఎక్కడివో చెప్పాలని నిల దీశారు. హిల్ట్ పాలసీ వల్ల హైదరాబాద్ ప్రజలకు మేలు జరుగుతుందని విశ్వా సం వ్యక్తం చేశారు. పారిశ్రామిక వేత్తల ను భయపెట్టడం కేటీఆర్‌కు మంచిది కాదని అన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డు కోవడం సరైనది కాదని బీఆర్ఎస్ కార్యని ర్వాహక అధ్యక్షుడికి హితవు పలికారు. రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. గత బీఆరఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరా భూమిని రూ.90 లక్షలకే కేటాయించారని, తమ ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎకరా కోటిన్నర లెక్కన కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఐదు ఎకరాల భూమిని రూ. 7.5 కోట్లకు ఇచ్చామని చెప్పిన శ్రీధర్‌బాబు.. కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్ల లెక్కలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దని కేటీఆర్‌కు మంత్రి సూచించారు. హిల్ట్ పాలసీతో హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని.. పారిశ్రామికవేత్త లను భయపెట్టడం, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. నీటి వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని మంత్రి స్పష్టం చేశారు. జీఆరఎంబీ సమావేశానికి హాజరై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం బలంగా వాదిస్తామని శ్రీధర్‌బాబు వెల్లడించారు. తమపై ఉన్న కోపాన్ని తెలంగాణ ప్రజలపై చూపవద్దని ఆయనకు సూచించారు. బీఆరఎస్ గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మలేద పేర్కొన్నారు. అందుకే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించారని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా సాగునీటి ప్రణాళిక: మంత్రి జూపల్లి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ప్రస్తుత నీటి లభ్యత, వర్షాభావ పరిస్థితు లను దృష్టిలో పెట్టుకుని రైతుల ప్రయోజనాల కోసం ప్రాజెక్టుల కింద ఆరుతడి పంటల సాగుకే ప్రాధాన్యం ఇవ్వాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. వనపర్తి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో బుధవారం ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి పారుదల సలహా మండలి స మావేశం నిర్వహించారు. సమావేశానికి పశు సంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, సాగునీటి పారుదల శాఖ అధికారులు హాజరయ్యారు. జూరాల, భీమా, నెట్టెంపాడు, కోయిలాసాగర్, ఆర్డీఎస్, కల్వకుర్తి తదితర ప్రాజెక్టుల నీటి లభ్యత, విడుదల, పంటల సాగు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్రల్లో వర్షాలు కురవడంతో జూరాల ప్రాజెక్టుకు కొంతమేర నీరు చేరిందని, దీంతో శ్రీశైలం ప్రాజెక్టులోనూ నీటి నిల్వలు పెరిగాయని చెప్పారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు డిసెంబరు వరకు నీరు అందించాల్సి ఉందని, తిరిగి సమృద్ధిగా వర్షాలు కురిస్తే తప్ప ఖరీఫ్ సీజన్‌కు పూర్తిస్థాయిలో సాగునీరు అందించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. సాగునీటి శాఖ అధికారులు అందిం చిన నివేదికను పరిశీలించిన అనంతరం రైతుల శ్రేయస్సు దృష్ట్యా ఆరుతడి పంటలు సాగు చేసుకోవడం మేలని సూచించారు. బోర్లు, బావులపై ఆధారపడే రైతులు కొంతమేర వరి సాగు చేసినా ఇబ్బంది ఉండకపోవచ్చని, అయితే ప్రాజెక్టు కాలువల ద్వారా సాగు చేసే రైతులు మాత్రం నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. జూరాల ప్రాజెక్టులో ప్రస్తుతం సుమారు 9 టీఎంసీల నీరు మాత్రమే ఉందని జూపల్లి తెలిపారు. అందులో సుమారు 7 టీఎంసీలను సాగునీటి అవసరాలకు, మరో 2 టీఎంసీలను తాగునీటి అవసరాలకు వినియోగించే అవకాశం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో నీటి నిల్వలు ఉన్నప్పటికీ నాగార్జున సాగర్‌తో పాటు ఇతర ప్రాజెక్టులకు కూడా నీటిని విడుదల చేయాల్సి ఉంటుందని వివరించారు. ఈ పరిస్థితులను రైతులు అర్థం చేసుకుని పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గత బీఆరెస్ ప్రభుత్వం పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణకు నికర జలాల కేటాయింపులు సాధించలేకపోయిం దని మంత్రి జూపల్లి విమర్శించారు. రూ.70 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఖర్చు చేసి, ప్రాజెక్టు పూర్తయిందంటూ జాతికి అంకితం చేసినట్లు ప్రకటించారని ఆరోపించారు. తెలంగాణకు ఉన్న నీటి హక్కులను సైతం ఆంధ్రప్రదేశ్‌కు అప్పగించారని విమర్శించారు. 68.5:31.5 నిష్పత్తిలో 811 టీఎంసీల కృష్ణా జలాల్లో తె లంగాణకు 512 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 299 టీఎంసీలు రావాల్సి ఉండగా, గత ప్రభు త్వం తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాను సరిగా వినియోగించుకోలేకపోయిందని ఆరోపించారు. ఎవరు ఎవరికి అన్యాయం చేశారో ప్రజలకు తెలుసని, ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కారుస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు.

గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించండి

(మొదటి పేజీ తరువాయి)

పరిహారం పూర్తయితే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీరు నింపే అవకాశం ఉందని వివరించారు. గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల సామర్థ్యం పెంపుపై సమగ్ర అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు కన్‌స్టలెంట్‌ను నియమిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణం

హైదరాబాద్, ఆగస్ట్ 12 (వార్త వేదిక సూర్య):

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి రేపు (గురువారం) భూమి పూజ చేయనున్నారు. కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. క్యూర్ పరిధిలో 16 నియోజకవర్గాల్లో రూ.807.40 కోట్లతో ఇందిరమ్మ టవర్ల నిర్మాణం చేపట్టనున్నారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులకు ఈ నెల 15 వరకు గడువు ఉంది. హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ 7, 9 ఫేజ్‌లు, గోకుల్ ఫ్లాట్స్ మధ్యలో ఉన్న అత్యంత ప్రైమ్ లొకేషన్‌లో ఈ ఇందిరమ్మ ఇళ్ల

టవర్స్‌ను నిర్మిస్తున్నారు. ఒక్కో టవర్‌కు రూ.10.80 కోట్ల చొప్పున వెచ్చించనున్నారు. ఈ నేపథ్యంలోనే నాలుగింటికి రూ.43 కోట్లు ఖర్చు చేయనున్నారు. సంవత్సరంలోగా దీనికి సంబంధించిన పనులు పూర్తి చేయాలని నిశ్చయంతో ఉన్నారు. మంగళవారం అధికారులు విడుదల చేసిన లేఅవుట్ ప్రకారం ఫేజ్ 1, 2 ఇందిరమ్మ ఇళ్లను ఒకే ప్రాంతంలో నిర్మించనున్నారు. రెండు టవర్లకు కలిపి 5.87 ఎకరాల భూమిని కేటాయించారు. ఫేజ్-1 కింద 480, ఫేజ్-2 కింద 600 ఇళ్లు నిర్మించనున్నారు. 1980 లో కేపీహెచ్‌బీ హౌసింగ్ బోర్డు కోసం దసరా సమయంలో పేజ్ 1, 2 ప్రాంతంలో ఇళ్లకు శంకుస్థాపన చేశారు. 47 ఏళ్ల కాలంలో ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐ జీ, ఈడబ్ల్యూఎస్ నివాసాలు వేలల్లోనే నిర్మించింది. తొలి గేటెడ్ కమ్యూనిటీగా మలేషియన్ టౌన్‌షిప్ నిర్మాణమైంది. తాజాగా ప్రభుత్వం నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి టవర్స్ మాదిరి నిర్మించడం హౌసింగ్‌బోర్డు చరిత్రలోనే ఇదే మొదటిసారి. ఇటీవల ఇళ్ల దరఖాస్తునకు గడువును ఈ నెల 15 వరకు పెంచారు. వరుసగా రెండో శనివారం, బోనాల సెలవులు రావడంతో గడువు పెంచాలని వివిధ వర్గాల నుంచి వచ్చిన వినతులను పరిగణనలోనికి తీసుకుని దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన, లాటరీ ప్రక్రియ మాత్రం ఆలస్యం కాకుండా చూడాలని హౌసింగ్ బోర్డుకు మంత్రి సూచించారు. ఈ నెలాఖరు నాటికి కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశంచేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరించారు. బుధవారం ఎంసీఆర్‌హెచఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సవిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సవిక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మార్కెట్‌లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశిరచారు. అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోదాంల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని సూచించారు. గోదాంల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హావి పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో యువతకు ప్రోత్సాహం ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్‌లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. అలాగే, విపత్తు నిర్వహణలో ఆర్మీ పాత్రపైనా సీఎం చర్చించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ తెలిపారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ కొనియాడారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, చారిత్రక వైభవాన్ని తిరిగి తెచ్చేందుకు మసీ నది పునరుజ్జీవనం అవసరమని పేర్కొన్నారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మేజర్ జనరల్ శ్రీనివాస్ రావు, ఇతర ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ వ్యవసాయ విధానాలపై బీహార్ ఆసక్తి

● ఆయిల్‌పామ్‌పై బిహార్.. మకానాపై తెలంగాణ ఆసక్తి ● సాంకేతికత, పంటల వైవిధ్యీకరణపై ఇరురాష్ట్రాల మంత్రుల చర్చ ● రైతు సంక్షేమానికి రూ.1.50 లక్షల కోట్ల వ్యయం: మంత్రి తుమ్మల ● అర్బన్ ఫార్మింగ్, మిద్దె పంటలను ప్రోత్సహించాలి

హైదరాబాద్, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న సాంకేతిక ఆధారిత కార్యక్రమాలు, రైతు సంక్షేమ పథకాలు, పంటల వైవిధ్యీకరణ విధానాలపై బిహార్ ప్రభుత్వం ఆసక్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో బిహార్ వ్యవసాయశాఖ మంత్రి విజయ్‌కుమార్ సిన్హా బుధవారం సచివాలయంలో తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. రెండు రాష్ట్రాల మధ్య వ్యవసాయరంగంలో పరస్పర సహకారం, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, ఉత్తమ విధానాల అధ్యయనం, రైతుల ఆదాయం పెంపు తదితర అంశాలపై ఇరువురు మంత్రులు విస్తృతంగా చర్చించారు. తెలంగాణలో రైతులకు అందిస్తున్న సాంకేతిక సేవలను మంత్రి తుమ్మల వివరించారు. వాతావరణ హెచ్చరికలను రైతులకు చేరవేయడం, రైతు నేస్తం ద్వారా వీడియో సమావేశాలతో రైతులతో అనుసంధానం, పంటల నమోదు, ఉపగ్రహ ఆధారిత పంటల పర్యవేక్షణ, యారియా బుకింగ్ దరఖాస్తు, అగ్రిస్టాక్ ద్వారా రైతుల గుర్తింపు వంటి కార్యక్రమాలను వివరించారు. కృత్రిమ మేధ ఆధారిత 'కృషివాస్' పంటల పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా పంటల్లో సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన ప్రాంతాల్లో సత్వర చర్యలు చేపట్టడం ద్వారా రైతుల పెట్టుబడి వ్యయాన్ని తగ్గించి దిగుబడి, లాభదాయకతను పెంచే విధానాలను వివరించారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తుమ్మల తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, సన్న వడ్లకు బోనస్ తదితర పథకాల అమలును వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఇప్పటివరకు సుమారు రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేపట్టిందని చెప్పారు. రైతుభరోసా కింద ఎకరానికి ఏడాదికి రూ.12 వేలు అందిస్తున్నామని, సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు.

ఆయిల్‌పామ్‌పై బిహార్ ఆసక్తి

పంటల వైవిధ్యీకరణకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తుమ్మల తెలిపారు. వరి, పత్తితో పాటు మొక్కజొన్న, కందులు, సోయాబీన్, మామిడి, ఎర్ర మిరప, పసుపు, ఆయిల్‌పామ్ తదితర పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. 2025–26లో తెలంగాణలో 3.11 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు ఉందని, 74 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్ పామ్ ఆయిల్ ఉత్పత్తితో 20.01 శాతం ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో సాధించినట్లు వివరించారు. తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, నర్సరీలు, ప్రాసెసింగ్ యూనిట్లు, సూక్ష్మ నీటిపారుదల సదుపాయాలపై బిహార్ మంత్రి విజయ్‌కుమార్ సిన్హా ఆసక్తిగా వివరాలు తెలుసుకున్నారు. బిహార్‌లో కూడా ఆయిల్‌పామ్ సాగును విస్తరించే అవకాశాలను పరిశీలిస్తామని, త్వరలోనే తెలంగాణకు అధికారుల, రైతుల ప్రతినిధి బృందాన్ని పంపుతామని తెలిపారు.

మకానాపై తెలంగాణ ఆసక్తి

బిహార్‌లో వ్యవసాయ రంగ పరిస్థితులు, పంటల క్లస్టర్ల విధానం, సాంకేతిక వినియోగం, పంటల వైవిధ్యీకరణపై విజయ్‌కుమార్ సిన్హా తెలంగాణ ప్రతినిధులకు వివరించారు. బిహార్‌లో చిన్న, సన్నకారు రైతులు 91 శాతం ఉండగా, వ్యవసాయంపై ఆధారపడే జనాభా 77 శాతం ఉందని తెలిపారు. మకానా, మొక్కజొన్న, పండ్లు–కూరగాయలు, తృణధాన్యాల కోసం ప్రత్యేక క్లస్టర్లను ఏర్పాటు చేసి ఉత్పత్తి, విలువ జోడింపు, మార్కెటింగ్‌కు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. దర్భంగా, మధుబని, సీతామర్హి ప్రాంతాల్లో మకానా క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. మకానా ఉత్పత్తి, పరిశోధన, విలువ జోడింపు, మార్కెటింగ్, అంతర్జాతీయ అవకాశాల కోసం మకానా బోర్డును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బిహార్‌లో మకానా సాగు, ప్రాసెసింగ్, విలువ జోడింపు, మార్కెటింగ్ విధానాలపై తెలంగాణ నుంచి ప్రతినిధుల బృందాన్ని పంపించి అధ్యయనం చేయిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. అదే విధంగా బిహార్ నుంచి వచ్చే ప్రతినిధులు తెలంగాణలో ఆయిల్‌పామ్ తోటలు, నర్సరీలు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఆధునిక సాగు విధానాలను పరిశీలించేలా ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. రెండు రాష్ట్రాల ప్రత్యేక వ్యవసాయ అనుభవాలు, సాంకేతిక పరిజ్ఞానం, పంటల వైవిధ్యీకరణ విధానాలను పరస్పరం పంచుకోవడం ద్వారా రైతుల ఆదాయం, ఉత్పాదకత, విలువ జోడింపు, మార్కెట్ అవకాశాలను పెంచవచ్చని ఇరువురు మంత్రులు అభిప్రాయపడ్డారు.

అర్బన్ ఫార్మింగ్‌కు ప్రోత్సాహం

ఇదే సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన అర్బన్ ఫార్మింగ్, కిచెన్ గార్డెనింగ్ ఎక్స్‌పో–2026 లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. నగరాల్లో అర్బన్ ఫార్మింగ్, మిద్దె పంటలు, కిచెన్ గార్డెనింగ్‌ను విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. తాజా ఆహారం, ఆరోగ్యకరమైన జీవనం, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని తెలిపారు. ఇంటి బాల్కనీ, మిద్దె, ప్రాంగణం వంటి చిన్న ప్రదేశాల్లోనే కుండీలు, గ్రో బ్యాగులు, ఇతర పాత్రల్లో కొత్తిమీర, పుదీనా, పాలకూర, కూరగాయలు, మూలికలను పెంచుకోవచ్చని చెప్పారు. వ్యవసాయం కేవలం పొలాలకే పరిమితం కాకుండా మిద్దెలు, బాల్కనీలు, పాఠశాలలు, కార్యాలయాలు, సామూహిక ప్రదేశాల్లోనూ చేపట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. "తాజాగా పండిద్దాం.. ఆరోగ్యంగా తిందాం.. పచ్చగా జీవిద్దాం" అనే సందేశం ప్రతి కుటుంబ జీవన విధానంగా మారాలని మంత్రి ఆకాంక్షించారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

తెలంగాణకు 11.56 లక్షల ఇండ్లు కేటాయించండి

(మొదటి పేజీ తరువాయి)

గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇళ్ల కేటాయింపు పక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్ 2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు పక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ ఉందని తెలిపారు. ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. కేంద్ర వాటా, సాధారణ రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబం ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే రాష్ట్ర బ్జడెట్‌లో కేటాయించినట్లు స్పష్టం చేశారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాలని పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా రాష్ట్రానికి వచ్చి ఖఓజఉ 2.0 కింద ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. అది చరిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్?2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు పక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ పేరుకుపోయినందున, ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై హైకోర్టు స్టే

(మొదటి పేజీ తరువాయి)

అయితే 4 వారాలైనా కౌంటర్ దాఖలు చేయలేదని న్యాయవాది విజయ్ గోపాల్ హైకోర్టుకు తెలిపారు. దీంతో ఈ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇస్తూ, విచారణను 4 వారా లకు వాయిదా వేసింది. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథ కాలకు చట్టబద్ధత లేదంటూ హైకోర్టు న్యాయవాది విజయ్ గో పాల్ పిటిషన్ దాఖలు చేశారు. 2014 నుంచి ఇప్పటివరకు ఈ పథకం కింద దాదాపు రూ.16 వేల కోట్లు పంపిణీ చేశారని, కానీ ఈ పథకాన్ని చట్టసభల్లో ఆమోదింపచేయలేదని తెలిపా రు. కేవలం జీవో ద్వారానే ఈ పథకాన్ని కొనసాగిస్తున్నారని ఇది చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏదైనా పథకం కొనసాగించాలంటే చట్టసభల్లో తీర్మానం చేసిన తర్వాత అమలు చేయాల్సి ఉంటుందని విజయ గోపాల్ వా దించారు. ఈ పిటిషన్‌పై గత నెల 9న విచారణ జరిగిన సంద ర్భంగా కౌంటర్ దాకలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బుధవారం జరిగిన విచారణ సందర్భంగా ప్రభుత్వం ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయలేదని న్యాయవాది విజయ్ గోపాల్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా సంక్షేమ కార్యక్రమమని, దీని కింద నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతులు లబ్ధి పొందుతున్నారని అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ కోర్టుకు తెలిపారు. వివిధ శాఖల నుంచి సమాచారం రావాల్సి ఉన్నందున కౌంటర్ దాఖలు చేయడం లో ఆలస్యమైందని కోర్టుకు తెలిపారు. కౌంటర్ దాఖలు చేయ డానికి ఏఏజీ 4 వారాల గడువు కోరారు. నాలుగు వారాల గ డువు ఇచ్చిన హైకోర్టు అప్పటివరకు కళ్యాణ లక్ష్మి షాదీ, ము బారక్ పథకాలపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చే సింది. తదుపరి విచారణ వరకు ఈ పథకం కింద ఎలాంటి చె క్కులు మంజూరు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

బీచ్‌శాండ్ మినరల్స్‌కు మరింత ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

అదానీ ప్రతినిధుల బృందం సీఎంకు వివరించింది.

శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యం

చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠినంగా వ్యవహరిం చాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు కీలక ఆదేశాలు జారీ చేశారు. వివిధ పోలీస్ స్టేషన్లలో న మోదవుతున్న కేసులను పరిశీలించి చర్యలకు ఉపక్రమించా లన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై సచివాలయం నుంచి ముఖ్యమంత్రి బుధవారంఉన్నతస్థాయి సవిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధి కారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.హై లెవల్ విటింగ్‌కు డీజీ పీ నుంచి స్టేషన్ హౌస్ ఆఫీసర్ల వరకూ రాష్ట్రవ్యాప్తంగా పోలీ సు అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో హోం మం త్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వర్చువల్‌గా రేంజ్ ఐజీలు, డీఐజీలు, జిల్లాల ఎస్పీలు, డీఎస్పీ, ఇన్‌స్పె

రంగారెడ్డి

సంఘ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి: కల్లేపల్లి రాజు, మంద జగన్

సికింద్రాబాద్, ఆగస్టు 12(వార్త వేదిక సూర్య)

సికింద్రాబాద్ పద్మశాలి సంఘం కార్యవర్గ సమావేశం కల్లేపల్లి రాజు ఆధ్వర్యంలో, సంఘం అధ్యక్షులు మంద జగన్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో సంఘం భవిష్యత్ కార్యక్రమాలు, సభ్యుల భాగస్వామ్యం, సంఘాన్ని మరింత బలోపేతం చేయడం, పద్మశాలి సమాజ సంక్షేమం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కల్లేపల్లి రాజు మాట్లాడుతూ.. నేటి నుంచి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో సభ్యులు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. సంఘం అభివృద్ధికి కృషి చేసే సభ్యులకు వారి సేవలను గుర్తించి తగిన బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. అనంతరం కల్లేపల్లి రాజు జన్మదినాన్ని పురస్కరించుకొని మంద జగన్ ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ సమాజ సేవలో మరింతగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మంద ఈశ్వర్, చింతకింది మల్లేష్, భోగ సంజీవ్ కుమార్, స్వర్గం బాబురావు, చింతకింది సాయికిరణ్, సంపత్ కుమార్, ఉగ్గు శ్రీధర్, గబ్బెట రాజు, జక్క శ్రీహరి, పులి శివ, తిరుమల రవి, శ్రీకాంత్, సతీష్, కర్నాటి ఆనంద్, ఆనందాస్ కరుణాకర్, శ్యామల శివకుమార్ తదితరులున్నారు.

కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్ ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య) :

రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ జన్మదిన వేడుకలు బాబుల్ రెడ్డి నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వెంకటేష్‌కు శాలువా కప్పి, పూలమాల వేసి సన్మానించి, మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినాన్ని పురస్కరించుకొని వెంకటేష్ కుటుంబసభ్యులతో కలిసి శ్రీనగర్ కాలనీలో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డిని, బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని వారి నివాసాల్లో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేష్ ఎల్లప్పుడూ ప్రజల కష్టాలను తెలుసుకొని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నిజమైన సేవా భావంతో ముందుకు సాగుతున్నారని కొనియాడారు. ఆయన దూరదృష్టి, పట్టుదల, నిజాయితీతో కూడిన నాయకత్వం వల్ల బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. వెంకటేష్‌కు ఆయు రారోగ్యాలు, ఆనందం, విజయాలు కలగాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎస్. వెంకటేష్‌కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

మన్న వెంకటేష్ ధర్మపత్ని మొదటి వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

రాజేంద్రనగర్, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య) :

మైలార్‌దేవపల్లి డివిజన్‌లోని పద్మశాలి భవన్‌లో మన్న వెంకటేష్ ధర్మపత్ని మొదటి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డి. రమేష్ ముదిరాజ్, హైదర్‌గూడ డివిజన్ అధ్యక్షులు నరేందర్ చిన్నన్న, జనరల్ సెక్రటరీ అజయ్ కుమార్, గంజి రాజు, మాజీ సైనికులు వాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఒడిబియ్యం మహా ప్రసాదం పంపిణీ

రాజేంద్రనగర్, 12 (వార్త వేదిక సూర్య) :

ఆషాఢమాసం బోనాల పండుగ సందర్భంగా రాజేంద్రనగర్‌లోని ఈదమ్మ దేవాలయంలో బుధవారం అమ్మవారి ఒడిబియ్యం మహా ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా బీజేపీ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అమ్మవారి ఒడిబియ్యం మహా ప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ గోషామహల్, గోల్కొండ అసెంబ్లీ ఇన్‌చార్జ్ వై. శ్రీధర్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు గుడిసె యాదయ్య, పంబల్ల రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

జన హృదయనేత వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

రాజేంద్రనగర్, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య) :

కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ జన్మదినం సందర్భంగా రాజేంద్రన గర్--అత్తాపూర్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి కోలన్ సుభాష్ రెడ్డి ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోలన్ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్‌లో పార్టీ బలోపేతానికి వెంకటేష్ తనవంతు కృషి చేస్తూ గడపగడపకు వెళు ్నారని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కార్తీక్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు నిరంతరం పోరాడుతున్న నాయకుడు వెంకటేష్ అని కొనియాడారు. ఆపదలో ఉన్నానంటూ ఎవరైనా పిలిస్తే 'నేనున్నాను' అంటూ ముందుండే నాయకుడు వెంకటేష్ అని అన్నారు. ఎవరికి ఆపద వచ్చినా వారిని తనవారిగా భావించి అండగా నిలిచే దయ, జాలి గుణం కలిగిన నాయకుడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డి. రమేష్ ముదిరాజ్, హైదర్‌గూడ డివిజన్ అధ్యక్షులు నరేందర్ చిన్న అన్న, ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, అశోక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్ల పై అధికారులు, ముఖ్య నాయకులతో సమావేశం

- టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి ఆగస్టు 12:

ఈ నెల 15న సంగారెడ్డిలో సిఎం రేవంత్ రెడ్డి సభ నేపథ్యంలో సంగారెడ్డి పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌజ్ లో పోలీస్ అధికారులు, ముఖ్య నాయకులతో జగ్గారెడ్డి, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమావేశం అయ్యారు. సీఎం సభ కు జనసమీకరణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సీఎం ఐఐటీ లోని హెలిప్యాడ్ నుండి బయలుదేరి నేరుగా ఐబీ చౌరస్తా వద్దకు చేరుకుంటారని అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ ల విగ్రహాలను ఆవిష్కరిస్తారు అని తెలిపారు. అనంతరం సీఎం మాట్లాడేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి జిల్లా నుండి వచ్చే లబ్ధిదారులు, కాంగ్రెసు నాయకులు కార్యకర్తల వాహనాల కోసం గంజి మైదాన్, మెడికల్ కాలేజీ లో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే లు, మంత్రుల వాహనాల ను డీఈవో కార్యాలయం లో పార్కింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఒక్క సంగారెడ్డి నియోజకవర్గం నుండి నలభై నుండి యాభై వేలమందిని సభకు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు. అధికారులు ఇరవై వేల మంది లబ్ధిదారులను తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. నారాయణ్ ఖేడ్ నుండి ఐదువేలు , ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఇతర ప్రాంతాల నుండి కలుపుకుని మొత్తం లక్షమందిని సభ కు తరలించేలా ప్లాన్ చేస్తున్నట్లు జగ్గారెడ్డి, సంజీవ రెడ్డిలు తెలిపారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులురఘు గౌడ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

- తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపు

రాజేంద్రనగర్, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య) :

భారతీయులందరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ సమైక్యతను చాటాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. రాబోయే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పిలుపు మేరకు ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ, టీఎన్‌జీవోస్ కాలనీలలో బీజేపీ నాయకులతో కలిసి తోకల శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని, జాతీయ ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు అడికే జనార్దన్, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, ఎల్.వి.రెడ్డి, నరసింహారెడ్డి, మన్మోహన్ రెడ్డి, రాజ్‌కుమార్, బొల్లా రామకృష్ణ, నర్సిరెడ్డి, పాండురంగ రెడ్డి, అడికే శివశంకర్, గోవర్ధన్ రెడ్డి, భాస్కర్, చందు నాయక్, అభి, శివ, తలారి చిన్న, మధుసూదన్ రెడ్డి, సురేష్, రవి, భూపతిరెడ్డి, శశిధర్ రెడ్డితో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

సీఎం సభకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- ఎస్పీ, అడిషనల్ ఎస్పీలతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి ఆగస్టు 12:-

సంగారెడ్డి జిల్లాలో ఈ నెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగ సభకు పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సీఎం పర్యటన నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి కలెక్టర్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. సీఎం పర్యటన రూట్ మ్యాప్, భద్రతా ఏర్పాట్లు, హెలిప్యాడ్, సభా వేదిక, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుంచి సీఎం ప్రయాణించే మార్గం, సభా వేదిక, ప్రజల రాకపోకలు, వాహనాల పార్కింగ్, రహదారులు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.

స్థానిక అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పటిష్టమైన భద్రతా ప్రణాళికను అమలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, సీఎం రూట్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ప్రాంతాల్లో భద్రతా చర్యలను సమన్వయంతో చేపట్టాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డితో కలిసి ప్రతిపాదిత హెలిప్యాడ్, సభా వేదిక, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, రాకపోకల మార్గాలు, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్: సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే

మొయినాబాద్

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ వద్ద నిరాహార దీక్ష చేస్తున్న ఇండ్ల ప్లాట్ల లబ్ధిదారులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పరామర్శించారు. లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి శ్రీదర్ బాబు సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరులో జెప్టో సంస్థతో కలిసి పనిచేస్తూ ప్రథమ స్థానంలో నిలిచిన ఈరంకి వేణు కుమార్ గౌడ్

రాజేంద్రనగర్, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య) :

జెప్టో రవాణా సంస్థతో కలిసి పనిచేస్తూ బెంగళూరులో ప్రథమ స్థానంలో నిలిచిన ఈరంకి వేణు కుమార్ గౌడ్‌కు సంస్థ తరపున మొదటి బహుమతి, అవార్డు లభించింది. రవాణా రంగంలో జెప్టో సంస్థతో కలిసి పనిచేస్తూ ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఈరంకి వేణు కుమార్ గౌడ్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. బెంగళూరుతో పాటు కర్ణాటకలోనూ రవాణా రంగంలో విశేషంగా సేవ లందిస్తూ ప్రత్యేక స్థానం సంపాదించారు.ఈ సందర్భంగా ఈరంకి వేణు కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. జెప్టో సంస్థతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందని, బెంగళూరులో ప్రథమ స్థానంలో నిలిచి మొదటి బహుమతి అందుకోవడం గర్వంగా ఉందని అన్నారు. రవాణా రంగంలో తమ ఉద్యోగులు చూపిస్తున్న ప్రతిభ, కష్టానికి లభించిన ఫలితమే ఈ అవార్డు అని పేర్కొన్నారు. ఉద్యోగుల కృషి, సహకారంతోనే ఈ విజయాన్ని సాధించగలిగా మని ఆయన తెలిపారు.

భక్తితో పూజలు.. సేవతో సంతృప్తి

రాజేంద్రనగర్ ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య) :

అమావాస్య సందర్భంగా బుధవారం మార్కండేయ నగర్ ఎల్లమ్మ దేవాలయంలో పగిడిమర్రి సూర్యనారాయణ సహకారంతో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నవితరణ కార్యక్రమం చేపట్టారు. భక్తులు ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ దైవభక్తితో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి మేలు చేకూరుతుందని అన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం గొప్ప సేవ అని, ప్రతి ఒక్కరూ తమకు చేతనైన మేరకు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏర్వ సత్యనారాయణ, గద్దె కృష్ణ, శ్రవణ్ కుమార్, పి. వాసు, గద్దె యాదగిరి, వీడెం రమేష్, యాదగిరి భాస్కర్, నరేందర్, సూరజ్, ఉమాదేవి, పద్మ, ప్రసన్న, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు నీట్--2027 దీర్ఘకాలిక ఉచిత కోచింగ్

- ఆగస్టు 22లోగా దరఖాస్తులు.. దరఖాస్తు రుసుము లేదు

రాజేంద్రనగర్ ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య) :

TGWREIS
TELANGANA SOCIAL WELFARE
RESIDENTIAL EDUCATIONAL INSTITUTIONS SOCIETY
Anti Gravity
Above Infinity

గురుకుల విద్యార్థులకు నీట్--2027 ప్రవేశ పరీక్షకు దీర్ఘకాలిక ఉచిత కోచింగ్ అందించేందుకు దర ఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ తదితర అర్హతలు కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని స ద్వినియోగం చేసుకోవచ్చు.

బాలురకు చిల్కూర్‌లో, బాలికలకు మహేంద్రహిల్స్‌లో ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ అందించనున్నారు. మొత్తం 200 సీట్లు అందుబాటులో ఉండగా, బాలురకు 100, బాలికలకు 100 సీట్లు కేటాయిం చారు. 2025--26 విద్యా సంవత్సరంలో బైపీసీ విభాగంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఎంపికైన విద్యార్థులకు వసతి సదుపాయంతో పాటు నీట్--2027కు అవసరమైన దీర్ఘకాలిక శిక్షణ అందించనున్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఆగస్టు 22లోగా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.వివరాలు, దరఖాస్తు కోసం: జ్ఞాన తెలంగాణ -- నీట్--2027 కోచింగ్ సమాచారం

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 85
గురువారం
13 ఆగష్టు 2026

ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాను

బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్, ఆగస్టు 12(వార్త వేదిక సూర్య)

ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. బుధవారం తార్నాక డివిజన్ వైశాలి గార్డెన్స్‌లో నివాసితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కాలనీ అధ్యక్షులు శ్రీ ఎన్. కోటేశ్వర్ రావుతో కలిసి ఆమె స్థానిక నివాసులతో మాట్లాడి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కాలనీలో పనిచేయని వీధి దీపాలు, రహదారులపై విస్తరించిన చెట్ల కొమ్మలు, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు, అలాగే గ్రౌండ్‌కు కొత్త క్రీడా పరికరాల ఏర్పాటు వంటి సమస్యలను నివాసితులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేష్ గౌడ్ మాట్లాడుతూ.. నివాసితులు తెలిపిన అన్ని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

బైరాగిగూడలో ఉద్యోగులకు పోలీసుల అవగాహన సదస్సు

మహేశ్వరం ఆగస్టు 12 వార్త వేదిక సూర్య

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని బైరాగిగూడ గ్రామంలోని విజయ కృష్ణ స్టైస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో ఈరోజు కందుకూరు పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హెచ్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలు, నకిలీ వీడియో కాల్స్ ద్వారా జరుగుతున్న మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాలు, "డిజిటల్ అరెస్ట్" పేరుతో మోసాలు, ఆన్‌లైన్ లోన్ మోసాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు.

అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, వీడియో కాల్స్‌కు స్పందించకుండా అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు.

అదేవిధంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి ఇతర మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం లేదా అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజలు, ఉద్యోగులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఇన్‌స్పెక్టర్ హెచ్. వెంకటేశ్వర్లు కోరారు.

ఎస్సి సెల్ బలోపేతానికి కృషి చేస్తాను: అనిల్ కుమార్

సికింద్రాబాద్, ఆగస్టు 12(వార్త వేదిక సూర్య)

ఎస్సి సెల్ బలోపేతానికి కృషి చేస్తానాని జి.అనిల్ కుమార్ అన్నారు. బుధవారం ఆయనను నార్త్ లాలాగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఎస్సి సెల్ చైర్మన్ గా నియమించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఎస్సి సెల్ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ఎస్సి వర్గాల సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జి. అనిల్‌కుమార్‌ను నార్త్ ఇయాలగూడ డివిజన్ ఎస్సీ సెల్ చైర్మన్‌గా ఎన్నిక చేయడం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు.

కార్వాన్ బోనాల ఉత్సవంలో శరణ్‌కు ప్రతిభా పురస్కారం

రాజేంద్రనగర్, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య) :

కార్వాన్‌లో కొలువైన శ్రీ దర్బార్ మైసమ్మ బోనా లోత్సవాల్లో ప్రతి ఏడాది ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అంద జేస్తున్నారు. ఇందులో భాగంగా విశ్వేశ్వర్ నగర్‌కు చెందిన విజయ్ కుమార్, భాగ్యరేఖ దంపతుల కుమారుడు బిజ్జ శరణ్ ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యాడు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినందుకు శరణ్‌కు ఈ పురస్కారం లభించింది. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా శరణ్ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా శరణ్ మాట్లాడుతూ శ్రీ దర్బార్ మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించాడు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత చదువులు చదివి విజయాలు సాధించాలని, అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ తమ కుటుంబంపై ఉండాలని శరణ్ తల్లిదండ్రులు కోరుకున్నారు.

హైడ్రా రాష్ట్రవ్యాప్తం కావాలి

- వివిధ జిల్లాల ప్రతినిధుల డిమాండ్
- కమిషనర్‌ను కలిసి హైడ్రాకు మద్దతు

రాజేంద్రనగర్, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య) :

తెలంగాణలో వేగంగా జరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో చెరువులు, కుంటలు, కాలువలు, పార్కులు, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా హైడ్రా తరహా వ్యవస్థను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని వివిధ జిల్లాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో హైడ్రా వ్యవస్థ రెండు దశాబ్దాల క్రితమే ఏర్పాటై ఉంటే నగరంలోని గొలుసుకట్టు చెరువులను మరింత సమర్థంగా కాపాడుకునే అవకాశం ఉండేదని వారు పేర్కొన్నారు. నగరంలో మాదిరిగా ఇతర ప్రాంతాల్లో చెరువులు, కుంటలు కనుమరుగుకాకుండా హైడ్రా సేవలను రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. హైడ్రాకు సంబంధించి ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను కలిసి ప్రతినిధులు సంపూర్ణ మద్దతు తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి, సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన స్పీక్ (సొసైటీ ఫర్ పీపుల్స్ ఎంపవర్‌మెంట్ విత్ యాక్షనబుల్ నాలెడ్జ్) ప్రతినిధులు కమిషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. తప్పుడు సమాచారంతో కోర్టులను, ప్రభుత్వ శాఖలను తప్పుదారి పట్టించే వారిపట్ల అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. తెలంగాణలోని పలు పట్టణాలు వరదల బారిన పడుతున్నాయని, గతేడాది వరంగల్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో చోటుచేసుకున్న వరదలు ఇందుకు నిదర్శనమని తెలిపారు.చెరువులు, కుంటలు, వరద కాలువలు ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షిస్తే వరదల తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు, చెరువుల రక్షణకు హైడ్రా తరహా వ్యవస్థ ఎంతో అవసరమని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో హైడ్రా తరహా వ్యవస్థను అందుబాటులోకి తీసుకువస్తే అక్రమ ఆక్రమణలకు అడ్డుకట్ట పడటంతో పాటు ప్రజా ఆస్తులను కబ్జా చేసేవారిలో భయం ఏర్పడుతుందని ప్రతినిధులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల రక్షణకు మరింత బలమైన చర్యలు చేపట్టాలని కమిషనర్‌ను కోరారు.

దేశభక్తి నినాదాలతో మార్మోగిన జగద్గిరిగుట్ట

జాతీయ జెండాలతో దేశభక్తి చాటిన విద్యార్థులు

హర్ ఘర్ తిరంగా పేరిట బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

కూకట్ పల్లి, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):

దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జగద్గిరిగుట్టలో భారీ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు జే.కే. శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో సుమారు 2,000 మంది విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీనివాస్‌నగర్‌లోని నవోదయ పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ చైతన్య పాఠశాల మీదుగా జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వరకు కొనసాగింది. విద్యార్థులు, కార్యకర్తలు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని దేశభక్తి నినాదాలు చేస్తూ ముందుకు సాగడంతో మార్గమంతా జాతీయ స్ఫూర్తితో సందడిగా మారింది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

జాతీయ జెండాలతో దేశభక్తి చాటిన విద్యార్థులు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయడంతో పాటు దేశభక్తి, జాతీయ ఐక్యత, దేశం పట్ల గౌరవ భావనను ప్రజల్లో మరింతగా పెంపొందించాలనే సందేశాన్ని ప్రజలకు అందించారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు చేతుల్లో త్రివర్ణ పతాకాలను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా నినాదాలు చేశారు.

ముఖ్య అతిథులుగా పలువురు బీజేపీ నేతలు

ఈ భారీ ర్యాలీకి ముఖ్య అతిథులుగా ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు అన్నద గౌడ్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి, నందం దివాకర్ తదితరులు హాజరయ్యారు. వారు ర్యాలీలో పాల్గొని విద్యార్థులు, కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జాతీయ జెండా దేశ గౌరవానికి, ప్రజల ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. యువతలో దేశభక్తి భావనను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

భారీగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

ఈ కార్యక్రమంలో విగ్నేష్ చారి, వాసు, సుధ, భరత్ సింహారెడ్డి, సురేష్ రెడ్డి, సిద్ధిరాం రెడ్డి తదితరులతో పాటు ఓబీసీ మోర్చా నాయకులు సతీష్ గౌడ్, విద్యాసాగర్, రమేష్, రవి యాదవ్, రమేష్ యాదవ్, రంగ శ్రీనివాస్ గౌడ్, రాజు యాదవ్, నాగరాజు యాదవ్, కుమార్ యాదవ్, మార్చాల శ్రీనివాస్ పాల్గొన్నారు. మహిళా నాయకులు వసుంధర, రేణుక, తేజస్విని, సబిత, సంధ్య తదితరులు కూడా ర్యాలీలో పాల్గొని జాతీయ జెండాలను ప్రదర్శించారు. సుమారు 2,000 మంది ఒకే వేదికపై త్రివర్ణ పతాకాలతో కదలడంతో జగద్గిరిగుట్ట పరిసరాలు దేశభక్తి నినాదాలతో మార్మోగాయి. దీంతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

కల్వకుర్తి అభివృద్ధికి రూ.80 కోట్ల నిధులు కోరిన ఎమ్మెల్యే కసిరెడ్డి

కల్వకుర్తి, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య) :

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై గౌరవ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ప్రత్యేక ప్రతిపాదనలు సమర్పించారు. బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే, నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.ఆమనగల్, కల్వకుర్తి మున్సిపాలిటీలలో సీసీ రోడ్లు, భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ పనుల కోసం మొత్తం రూ.80 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో ఆమనగల్‌కు రూ.30 కోట్లు, కల్వకుర్తి మున్సిపాలిటీకి రూ.50 కోట్లు కేటా యించాలని ప్రతిపాదించారు. అదేవిధంగా నియోజకవర్గంలో పేదలు, లంబాడీ కుటుంబాలు అధికంగా ఉన్న నేపథ్యంలో అదనంగా 2,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ ఇళ్ల ద్వారా గృహ అవసరం ఉన్న మరిన్ని అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజ కవర్గంలోని అన్ని గ్రామాలు, గ్రామపంచాయతీలలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని కూడా ముఖ్య మంత్రిని అభ్యర్థించారు. పట్టణాలు, గ్రామాల్లో మౌలిక వసతులను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ ప్రతిపాదనలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

గట్టుప్పల.ఆగస్టు 12.వార్త వేదిక సూర్య:

గట్టుప్పల మండల కేంద్రంలో వట్టికోటి లింగయ్య ఇటీవల మరణించడం తో వారి కుటుంబాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు అనంతరం మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం 5000 మాజీ MPP అవ్వారి గీత శ్రీనివాస్ 5000 BRS గ్రామ శాఖ అధ్యక్షులు బండారు చంద్రయ్య 5000 వార్డ్ సభ్యులు పున్న ఆనంద్ 2500 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తిరందాసు ఆనంద్, దోర్నాల అమరేందర్, కర్నాటి అబ్బయ్య,తిగుల్ల ఈశ్వరప్ప, వావిల్ల వెంకటేశం, పగిళ్ల శంకరయ్య,పులిపాటి వెంకటేశం, పగిల్ల హనుమంతు,చెరుపల్లి నగేష్,పెదగాని రాములు,చిలుకూరి సాయి,పగిళ్ల సాయి తదితరులు పాల్గొన్నారు

నల్లగొండ

హర్ ఘర్ తిరంగా: జాతీయజెండాను ఎగురవేసి మహనీయులను స్మరించుకుందాం: ఉమామహేశ్వరిరెడ్డి

రాజేంద్రనగర్, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య) :

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని గర్వంగా ఎగురవేయాలని ఉమామహేశ్వరి రెడ్డి పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించారు.

?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జాతీయ జెండా మన అందరి ఐక్యతకు, దేశభక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ నివాసాలపై మువ్వన్నెల జెండాను ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పించాలని కోరారు. ఈ ర్యాలీలో కాలనీవాసులు, యువకులు పాల్గొన్నారు.

డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యంగులకు ఉపాధి కల్పనపై శిక్షణ

దేవరకొండ ఆగస్టు 12 (వార్తా వేదిక సూర్య):-

నల్గొండ జిల్లా, దేవరకొండ మండల సమాఖ్య కార్యాలయం లో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యంగులకు స్వయం ఉపాధి కల్పనపై ఒక్కరోజు ఉపాధి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు, అనంతరం దివ్యంగులకు ఉపాధి సంబందించిన సీడ్ గ్రాంట్ యూనిట్ పత్రాలను అందజేశారు, దివ్యంగుల అభివృద్ధి లక్ష్యంగా, సమాజంలో తమ సొంత స్వయం శక్తి తో ఎదిగి ఇతరులపై ఆధారపడకుండా,ఉండాలని ఉద్దేశం తో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సబ్సిడీ తో కూడిన యూనిట్ లను అందజేయడం జరిగింది, సమాజంతో దివ్యంగులు పోటీపడి ఎదగాలని వ్యాపారం లో వ్యాపారం లో గొప్ప అభివృద్ధి చెందాలనే గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సభ్యులు తెలియజేసారు, ఈ కార్యక్రమం లో రెడ్డీస్ ఫౌండేషన్ సభ్యులు నల్గొండ తెరిటరీ హెడ్ సాయి తేజ, దేవరకొండ క్లస్టర్ కోర్డినేటర్ నేర్లపల్లి వినయ్ కుమార్, మిర్యాలగూడ క్లస్టర్ కోర్డినేటర్ ఓం ప్రకాష్,మరియు నైబర్ హుడ్ సెంటర్ వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు

నాగార్జున కరస్పాండెంట్ కళ్ళు రూప అనుమానాస్పద మృతి

ఎమ్మెల్యే బాలు నాయక్ పరామర్శ

సంబంధిత బాధ్యులపై కఠిన మైన చర్యలు తీసుకోవాలి పోలీస్ అధికారులకు సూచన

దేవరకొండ ఆగస్టు 12 (వార్తా వేదిక సూర్య):-

కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన నాగార్జున స్కూల్ కరస్పాండెంట్, కళ్ళు రూప రెడ్డి మూర్తి అనుమానాస్పదంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ ఆసుపత్రికి చేరుకొని ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు

ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలికితీసి, ఘటనకు బాధ్యులైన వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కొండమల్లేపల్లి సీఐని ఆదేశించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయని జమున మాధవరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి వేమన్ రెడ్డి, చందంపేట మాజీ ఎంపీపీ ఏదుపుల గోవిందు యాదవ్, మండల అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ కోతి యుగంధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోట్ల జగదీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఆవిర్భవించిన ఏకైక విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్

ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు

దేవరకొండ ఆగస్టు 12 (వార్తా వేదిక సూర్య):-

దేవరకొండ లో ఘనంగా ఎఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం నాడు దేవరకొండ పట్టణ కేంద్రంలో ఎఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ఎఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతాకాన్ని ఎగురవేశారు అనంతరం జరిగిన 90వ వారోత్సవాల సభలో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్, మాజీ డివిజన్ కన్వీనర్ బొమ్ము రామాజనేయులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు నాయకులు మాతంగి హన్మంత్,గుమ్మడం ప్రణీత్, నోముల అజయ్, గంగిడి అనిల్ రెడ్డి,పావని,టి పప్పీ,కిరణ్, మధు, అనూష, మాదవి,అంజలి,బన్నీ,శృతి, శ్రావ్య, అనుష, మల్లేశ్వరి, లక్ష్మి తదితరులు వున్నారు

నాగర్‌కర్నూల్

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను స్వాగతం పలికిన రామావత్ రమేష్ నాయక్

దేవరకొండ ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):-

ఈరోజు కొండమల్లేపల్లి పట్టణానికి విచ్చేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారిని మరియు కమిషన్ నెంబర్ నేనావత్ రాంబాబు నాయక్ గారిని కొండమల్లేపల్లి చౌరస్తాలో రామావత్ రమేష్ నాయక్ గారు మరియు ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు సాధారణంగా స్వాగతం పలికి శాల్వాతో సత్కరించడం జరిగింది అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు నేనావత్ కృష్ణ, నేనావత్ మధు, ఆదిరాల రమేష్, మూడవత్ జగ్రూ నాయక్, శంకర్ నాయక్, సైదులు,కోర్ర కోటేష్, బాలు, బాలకృష్ణ, అందుగుల నాగరాజు, అందుగుల కేశవులు తదితరులు పాల్గొన్నారు

భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు ఇవ్వాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) మండల అధ్యక్షుడు రేవళి యాదయ్య

నాంపల్లి ఆగస్టు 12(వార్తా వేదిక సూర్య)

మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) మండల అధ్యక్షుడు రేవళి యాదయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇంటి నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్న కూలీలు మొదలుకొని తాపీ మేస్త్రిలు ఎలక్ట్రిషన్ ప్లంబర్ కార్మికులు రకరకాల కార్మికులు ఇంటి నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నారు వెల్ఫేర్ బోర్డు ద్వారా గుర్తింపు కార్డులు పొందాలని దాని ద్వారా ప్రభుత్వ పథకాలు పొందే అవకాశం ఉంటుందని ప్రమాద చెట్టు ఏదైనా జరిగిన ఇంటి యజమానిపై ఎలాంటి భారం లేకుండా ప్రభుత్వమే కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందించే విధంగా ఈ కార్డు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు అందుబాటులో ఉన్న మీ సేవలో ఆధార్ కార్డు రేషన్ కార్డ్ బ్యాంకు ఖాతా వివరాలు రెండు పాస్ ఫోటోలు పని ప్రదేశాల్లో ఫోటో ఒకటి దిగి మీ మీ సేవలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి లేబర్ కార్డు పొందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు ప్రతి ఒక్కరు భవన నిర్మాణ కార్మిక సంఘం టసిఐటియుఊ మండల కమిటీ సభ్యులని అక్కడున్న శాఖ అధ్యక్షులుని సంప్రదించాలని సభ్యత్వం పొందాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

నైపుణ్యమే విజయానికి తొలి అడుగు

డైరెక్టర్ ఎం.డి. మునవ్వర్ అలీ

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 12 (వార్తా వేదిక సూర్య)

తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో రాజేంద్రనగర్, హైదరాబాద్‌లోని బి.ఐ.ఆర్.ఇ.డి ఇనిస్టిట్యూట్ (బ్యాంకర్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్, ఎంటర్‌ప్రెనర్ షిప్ డెవలప్మెంట్) ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ ఎం.డి. మునవ్వర్ అలీ తెలిపారు.

ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ శిక్షణా కార్యక్రమాలు 2026 ఆగస్టు 17 నుండి ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు. అనుభవజ్ఞులైన శిక్షకుల పర్యవేక్షణలో ఆధునిక పరికరాలతో సిద్ధాంతంతో పాటు విస్తృత ప్రాక్టికల్ శిక్షణ అందించబడుతుందని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం అభ్యర్థులు ఉద్యోగాలు పొందడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కూడా సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక మార్గదర్శకత్వం అందించనున్నట్లు వెల్లడించారు. ఏసి, రిఫ్రిజిరేటర్ రిపేర్, ఎలెక్ట్రికల్ హౌస్ వైరింగ్, మోటర్ రివైండింగ్ , ఎం. ఎస్ ఆఫీస్ (కంప్యూటర్ ట్రైనింగ్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితం. శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత వసతి (హాస్టల్), ఉచిత భోజనం, అవసరమైన శిక్షణా సామగ్రి మరియు ఇతర సౌకర్యాలు కల్పించబడతాయని తెలిపారు. కోర్సును విజయవంతంగా పూర్తిచేసిన అర్హులైన అభ్యర్థులకు 100% ప్లేస్‌మెంట్ సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ఆసక్తి గల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నందున వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. సంప్రదించవలసిన నంబర్లు 9494963976, 9398524699, వెబ్‌సైట్: ఽఽఽ.ఎఅతీవ.శీతీవ్ర, నైపుణ్యమే విజయానికి తొలి అడుగు. ఉచిత శిక్షణ, ఉచిత వసతి, ఉచిత భోజనం, నాణ్యమైన శిక్షణ, ఉద్యోగ సహాయంతో యువత జీవితాల్లో మార్పు తీసుకురావడమే బి.ఐ.ఆర్.ఇ.డి ఇనిస్టిట్యూట్ లక్ష్యమని, ఈ అవకాశాన్ని ప్రతి అర్హత కలిగిన నిరుద్యోగ యువకుడు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ డైరెక్టర్ ఎం.డి. మునవ్వర్ అలీ పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ పంచాయతీ రాజ్ జిల్లా కార్యదర్శిగా ఎస్.జానారెడ్డి

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 12 (వార్తా వేదిక సూర్య)

తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ పంచాయతీ రాజ్ జిల్లా కార్యదర్శిగా ఎస్.జానారెడ్డి నియమితులయ్యారు. చిట్యాల ఎంపీడీవో కార్యాలయంలో పని చేస్తున్న జానారెడ్డికి బుధవారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంజయ్య, ఉపాధ్యక్షుడు కిరణ్, జిల్లా అధ్యక్షులు కరుణాకర్‌గౌడ్‌లు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సోమనాథ్, సైదులు, ఫణి, హరిప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం జానారెడ్డిని సన్మానించారు.

రాధాని కబ్జాచేసిన ఘనపురం మాజీ సర్పంచ్ తోటకూర పావని పరమేష్

పెద్ద అడిశాలపల్లి ఆగస్టు 12(వార్తా వేదిక సూర్య):-

ఉమ్మడి పెద్ద అడిసర్లపల్లి మండలంలోని గుడిపల్లి మండలం చెందిన ఘనపురం గ్రామ మాజీ సర్పంచ్ తోటకూర పావని పరమేష్ యాదవ్ నూతనంగా నిర్మించుకున్న ఇల్లు కు సరియైన దారి లేకపోవడంతో ఒక నిరుపేద రైతు దారిని కబ్జా పేరుతో ప్రచారం చేస్తూ దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు అని రైతు గణపురం వెంకటేశ్వర్లు

గత కొన్ని సంవత్సరాల క్రితం దారి కోసం భూమిని కొనుగోలు చేసుకున్న రైతు పట్ట పొంది ఉన్నాడు

ఇది పట్టా కాదు కబ్జా అని ప్రచారం చేస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్న గణపురం మాజీ సర్పంచ్ పావని పరమేష్ గణపురం

పేద రైతు బాట కోసం న్యాయ పోరాటం

35 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటున్న ఒక పేద రైతుకు బాట విషయంలో తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని గ్రామ ప్రజలకు తెలిసిన వీటి విషయంపై అబద్ధాల ప్రచారం చేస్తున్న మాజీ సర్పంచ్ పావని పరమేష్ పై ఎవరిది నిజమైనదో విచారణ జరిపించి సంబంధిత రోడ్డు ఆక్రమాలకు పాల్పడినటువంటి వ్యక్తులపై భూ అక్రమాల చట్టంపై చర్యలు తీసుకొని ఆక్రమించినలపై చర్యలు తీసుకోని అధికారులు కోరారు

సొంత భూమికి బాట లేకపోవడంతో సుమారు 35 సంవత్సరాల క్రితం పక్క రైతు వద్ద నుంచి బాట కొనుగోలు చేసుకుని చేసుకున్నప్పటికీ అప్పటి నుంచి అదే మార్గం ద్వారా తన పొలానికి వెళ్లి వ్యవసాయం చేసుకుంటున్నాడని రైతు గణపురం వెంకటేశ్వర్లు చెబుతున్నాడు. అయితే ప్రస్తుతం అదే బాట పక్కన మాజీ సర్పంచ్ పావని పరమేష్ యాదవ్ ఇల్లు నిర్మించుకుని, ఆ మార్గాన్ని తన ఇంటి అవసరాలకు ఉపయోగించుకుంటూ బాటను ఆక్రమించుకున్నారని రైతు ఆరోపిస్తున్నాడు గణపురం వెంకటేశ్వర్లు ఆరోపిస్తున్నారు

తనకు ఉన్న బాటను కాపాడుకోవడానికి పేద రైతు కంచె ఏర్పాటు చేసుకోవడానికి ప్రయత్నించగా, ప్రజలకు తప్పుడు సమాచారం చెప్పి, రైతుకు అడ్డువడేలా చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతు వాపోతున్నాడు.

పేద రైతు హక్కులను కాపాడాలి.

35 సంవత్సరాలుగా ఉపయోగిస్తున్న బాటపై అధికారులు సమగ్ర విచారణ చేయాలి.

రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించి, రికార్డుల ఆధారంగా నిజానిజాలు తేల్చాలి.

ఎవరైనా బాటను ఆక్రమించి ఉంటే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి గణపురం గ్రామ రైతు నేరడుగుమ్మ వెంకటేశ్వర్లు గణపురం గ్రామ ప్రజలను గుడిపల్లి తాసిల్దార్ ను విజ్ఞప్తి చేస్తున్నాను

ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలు కావాలి

రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 12 (వార్తా వేదిక సూర్య)

షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి అభివృద్ధి కి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు పకడ్బందీగా అమలు కావాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం ఆయన కమిషన్ సభ్యులతో కలిసి నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూముల సమస్యలు, దాడుల కేసులు, ఉద్యోగాలలో ఎస్సీ ,ఎస్టీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు, తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. వివిధ అంశాలపై సమీక్ష సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ సి ల కై వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సబ్ ప్లాన్ నిధులు పక్కాగా వినియోగించాలని,దారి మళ్లించవద్దని, ఒకవేళ దారి మళ్ళి ఇస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు మిర్యాలగూడ డివిజన్లో శూన్యపహాడ్, గణేష్ పహాడ్ రోడ్డు వ్యవహారాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తో కోరారు .జిల్లాలో ఎస్సీ, ఎస్టీల పై దాడులకు సంబంధించి కోర్టు కేసులు జాప్యం లేకుండా పరిష్కరించాలని , శిక్షల శాతాన్ని పెంచాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను ఆదేశించారు. చండూరు మండలం అంగడిపేటకు చెందిన ఎస్సీ మహిళ మేకల బుచ్చమ్మ ఇంటి వివాదం కేసును విచారించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ ఎస్టీ దాడుల కేసుల్లో బాధితులకు అందించాల్సిన కోటి 89 లక్షల రూపాయల పరిహారాన్ని సాధ్యమైనంత త్వరగా తెప్పించేందుకు ప్రయత్నిస్తామని, అలాగే కులాంతర వివాహాలు చేసుకున్న వారికి, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు నిధులు తెప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు .ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రితో నిర్వహించనున్న హై పవర్ కమిటీలో పీటన్నిటిపై సమీక్షించి నిధులు మంజూరు చేయమని కోరనున్నట్లు వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగాలలో రిజర్వేషన్ పాటించాలని, ప్రమోషన్లలో ఎవరికి అన్యాయం జరగకుండా చూడాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వెయ్యి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని ,మరో వెయ్యి ఇండ్లు ఇస్తామని తెలియజేశారని వెల్లడించారు. రాష్ట్రంలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు నిధులు కేటాయించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరనున్నట్లు ఆయన వెల్లడించారు.రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ ల పై దాడుల కేసుల పరిష్కారం, డ్రగ్స్ అరికట్టడంలో పోలీసు, రెవెన్యూ శాఖలు చేస్తున్న కృషిని ప్రశంసించారు. నల్గొండ బైపాస్ లో ఉన్న మహాత్ముల విగ్రహాలను అక్కడినుండి కదిలించవద్దని, ఎస్సీ, ఎస్టీల పై దాడుల కేసులకు సంబంధించిన అడ్వకేట్ దర్శన్ కు గన్మెన్ రక్షణ కల్పించాలని, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అవుట్సోర్సింగ్ ఉద్యోగాల నియామకానికి సంబంధించిన అంశంపై విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ కేసులో తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు అయ్యేలా చేయాలని, శూన్య పహాడ్ ,గణేష్ పహాడ్ రోడ్డుకు సంబంధించిన సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సాహక మొత్తాన్ని ఇప్పించడంలో చొరవ తీసుకోవాలని కోరారు.

మరో సభ్యులు రాంబాబు నాయక్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేకూర్చేందుకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలను పర్యటిస్తున్నదని, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధి కి ఇతర రాష్ట్రాలలో సైతం ఎస్సీ, ఎస్టీలపై అధ్యయనం చేయడం జరిగిందని, నల్గొండ జిల్లాలో గతంలో కంటే కేసుల పరిష్కారం ఎంతో మెరుగ్గా ఉందని, ఎస్సీ, ఎస్టీల భూముల విషయంలో అగ్రవర్ణాల ఆధిపత్యానికి అరికట్టే చర్యలు తీసుకోవాలని, గుడితాండా ఆర్ అండ్ ఆర్ లో తండ్రులకు నష్టపరిహారం రాగా, కొడుకులకు ప్యాకేజీ రాలేదని, ఈ విషయంపై ప్రత్యేకంగా విచారణ నిర్వహించి అందరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరారు. సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి పై దాడులకు సంబంధించి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఇందులో భాగంగా జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసి రెండుసార్లు సమావేశాలు నిర్వహించామని, రెవిన్యూ ,పోలీస్ తరఫున ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎస్సీ, ఎస్టీల కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, ప్రతి నెల క్రమం తప్పకుండా పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామని, ఎస్సీ ,ఎస్టీల ప్రజల హక్కులు కాపాడడంలో వారి ఇబ్బందులను తీర్చేందుకు శాయ శక్తుల కృషి చేస్తున్నామని, డివిజన్ ,మండల స్థాయిలలో కూడా అధికారులు ఎస్సీ, ఎస్టీ ల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

జిల్లా ఎస్సీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమంలో భాగంగా నల్గొండ జిల్లాలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటుతోపాటు ,నిరంతర సమీక్షలు, దాడులలో బాధితులకు నష్టపరిహారం ఇప్పించడం, క్రమం తప్పకుండా పౌర హక్కుల దినం నిర్వహించడం చేస్తున్నామని, ప్రతి సంవత్సరం జిల్లాలో 90 నుండి 100 వరకు ఎస్సీ, ఎస్టీలపై దాడుల కేసులు నమోదు అవుతున్నట్లు వెల్లడించారు. పలు సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఎస్ సి,ఎస్ టి ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కే. లక్ష్మీనారాయణ, కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమకరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ,సాంఘిక సంక్షేమ శాఖ డిడి శశికళ, డిటిడిఓ కమలాకర్ ,డి.ఎఫ్.ఓ రాజశేఖర్, డిఆర్ఓ దశరథ్, ఆర్డీవోలు,డిఎస్పీలు, పాల్గొన్నారు. అంతకుముందు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సమీక్ష కోసం జిల్లా చేరుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సభ్యులకు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పుష్పగుచ్ఛాలను అందజేసి ఘన స్వాగతం పలికారు.

ఆషాఢమాసం ముగింపు సందర్భంగా మెహందీ వేడుకలు

నాగర్ కర్నూల్ ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య) :

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఆషాఢమాసం ముగింపు సందర్భంగా మెహందీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో హాజరై ఒకరికొకరు మెహందీ పెట్టుకుంటూ సందడి చేశారు. కళాశాల ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. ఆషాఢమాసం ముగింపు సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో ఉత్సాహాన్ని నింపింది.

కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ మాట్లాడుతూ ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఉమాదేవి,వనిత,శోభారాణి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

నేనావత్ బుజ్జి మృతి చాలా బాధాకరం : బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ ఆగస్టు 12 (వార్తా వేదిక సూర్):-

దేవరకొండ మండలం లోని కట్టకొమ్ము తండా గ్రామం కు చెందిన నేనావత్ పాండు నాయక్ గారి సతీమణి నేనావత్ బుజ్జి మృతి చాలా బాధాకరం అని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ అన్నారు . బుధవారం నేనావత్ బుజ్జి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం నేనావత్ పాండు నాయక్ 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నేనావత్ శివయ్య , నేనావత్ నర్సింహ , కేతావత్ హరిలాల్ నాయక్ , నేనావత్ చందర్ నాయక్ , కొర్ర వగ్యా,నేనావత్ నాగార్జున నాయక్ , నేనావత్ భాస్కర్ నాయక్ ,నేనావత్ రాజశేఖర్ , హరిరామ్ నాయక్ , రమేష్ ,తదితరులు ఉన్నారు

ఎస్ఎస్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్‌లో డెంటల్ క్యాంప్

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 12 (వార్తా వేదిక సూర్య)

నల్గొండ పట్టణంలోని ఎస్ఎస్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి కామినేని హాస్పిటల్స్ సహకారంతో బుధవారం విద్యార్థులకు డెంటల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కామినేని హాస్పిటల్స్‌కు చెందిన సీనియర్ వైద్యులు విద్యార్థులకు దంతాల ఆరోగ్యం, దంత సమస్యల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా దంతాలను శుభ్రం చేసుకోవడం, ఆహారపు అలవాట్ల విషయంలో జాగ్రత్తలు పాటించడం, దంత సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం వంటి పలు సూచనలు చేశారు. క్యాంప్‌లో భాగంగా విద్యార్థులందరికీ దంత పరీక్షలు నిర్వహించి, వారికి ఉన్న దంత సమస్యలను గుర్తించి తగిన సూచనలు, సలహాలు అందించారు.

ఈ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్స్ సీనియర్ డాక్టర్ సుచరిత, పీడో విభాగం హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ డా. రాజేందర్ రెడ్డి, డా. యశ్వంత్, పాఠశాల కరస్పాండెంట్ సత్యశ్రీ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

చలో హైదరాబాద్ బహిరంగ సభ

ఆగస్టు12వనపర్తి(వార్తా వేదిక సూర్య) :

TSCPSEU ఆధ్వర్యంలో ఈనెల 23న హైదరాబాద్లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పానగల్ మండల డిప్యూటీ తహశీల్దార్, ఎచీ+ా జిల్లా అధ్యక్షుడు అశోక్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలీల, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తిరుమల రావులు పోస్టర్లను విడుదల చేశారు. జూఆ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, ఉద్యోగుల పెన్షన్ భద్రతకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డీ-35 కాలువ అత్యవసర సైఫాన్

ఆగస్టు12 వనపర్తి(వార్తా వేదిక సూర్య) :

చిన్నంబావి మండల పరిధిలోని చిన్నదగడ గ్రామ సమీపంలో గోపాల్ దిన్నె రిజర్వాయర్ నుంచి వచ్చే డీ-35 కాలువ అత్యవసర సైఫాన్ గేటు లీకేజీ కారణంగా నాలుగు రోజుల పాటు సాగు నీటిని నింపివేశారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలతో మండల నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్ సారధ్యంలో రెండురోజుల పాటు శ్రమించి నూతన సైఫాన్ గేటును బుధవారం అమర్చి రైతులకు సాగునీటిని విడుదల చేశారు. మండల రైతాంగం హర్షం వ్యక్తం చేశారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ఆగస్టు12 వనపర్తి(వార్తా వేదిక సూర్య) :

యువత చెడు మార్గంలో పయనించకుండ భవిష్యత్ పట్ల అవగాహన కల్గి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. అశ్విని అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జువెనైల్ జస్టిస్ బోర్డు కార్యాలయంలో యువతకు, మహాత్మా జ్యోతిబాఫులే బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఉచిత న్యాయ సేవలకై 15100 సంప్రదించాలన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 85
గురువారం
13 ఆగష్టు 2026

హెచ్ఐవీ నివారణకు అవగాహనే ప్రధాన ఆయుధం

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య) :

నాగర్‌కర్నూల్ జిల్లాలో హెచ్ఐవీ ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ర్యాలీని నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవీపై భయపడాల్సిన అవసరం లేదు.. సరైన అవగాహనతో దానిని నివారించవచ్చు అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. హెచ్ఐవీ వ్యాప్తికి సంబంధించిన వాస్తవాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు అనే విషయాలపై శాస్త్రీయ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

ముఖ్యంగా విద్యార్థులు, యువత హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై సరైన సమాచారాన్ని తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. సామాజిక మాధ్యమాలు, ఇతర మార్గాల ద్వారా వ్యాప్తి చెందుతున్న అసత్య ప్రచారాలను నమ్మకుండా వైద్య నిపుణులు, ఆరోగ్యశాఖ అందించే విశ్వసనీయ సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని కోరారు.

హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల సమాజంలో ఎలాంటి వివక్ష, అవమానం, నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. హెచ్ఐవీ సోకిన వ్యక్తులను దూరంగా ఉంచడం లేదా వారిని సామాజికంగా వెలివేయడం సరైన పద్ధతి కాదన్నారు. వారికి అవసరమైన వైద్య సేవలు, మానసిక ధైర్యం, కుటుంబ మరియు సామాజిక మద్దతు అందేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, విద్యాసంస్థలు, ప్రజలు అధికంగా ఉండే ప్రాంతాల్లో హెచ్ఐవీ నివారణపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కేవలం ఒకరోజు కార్యక్రమానికే పరిమితం కాకుండా నిరంతరంగా అవగాహన కల్పించడం ద్వారా ప్రజల్లో ఆరోగ్యకరమైన మార్పు తీసుకురావాలని అన్నారు.

బి పాజిటివ్ టు ప్రివెంట్ హెచ్ఐవి పాజిటివ్,అనే నినాదంతో చేపడుతున్న ఈ ప్రచార కార్యక్రమం ద్వారా హెచ్ఐవీ నివారణ, ముందస్తు పరీక్షలు, వైద్య సేవలు, చికిత్సకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి ప్రారంభమైన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ, ఇమైనైజేషన్ అధికారి డాక్టర్ రవి నాయక్, విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర సత్యమన్న 31వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు...

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):

దివంగత నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పాలమూరు జిల్లా పులిబిడ్డ, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ యం. సత్యనారాయణ (ఎర్ర సత్యమన్న) 31వ వర్ధంతి సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎర్ర సత్యమన్న చౌరస్తాలో ఉన్న సత్యమన్న విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే రాజశేఖర్ తో కలిసి మిథున్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యమన్న బడుగు, బలహీన వర్గాల కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తతే రక్షణ: పోలీసుల అవగాహన..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ డి. జానకి, సూచనలతో మహబూబ్‌నగర్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సురక్షా కా తిరంగా -- స్టే అలెర్ట్ , స్టే అవేర్‌నెస్ , స్టే సైబర్ సేఫ్ " కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్మాస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి డీఎస్పీ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌లు, ట్రేడింగ్ యాప్‌లు, కొరియర్ ఫ్రాడ్‌లు, లోన్ యాప్‌లు, క్యూ ఆర్ కోడ్ మోసాలు, ఆన్‌లైన్ ఉద్యోగ మోసాలు, సోషల్ మీడియా మోసాలు, 'డిజిటల్ అరెస్ట్' వంటి సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీ, యూపీఐ పిన్, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు ఇతరులతో పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు. పోలీసులు ఎప్పుడూ వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయరని స్పష్టం చేశారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం సైబర్ భద్రతపై అవగాహన వీడియోలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరి కుమార్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, మహిళా ఎస్ఐ వసంత, సైబర్ క్రైమ్ ఎస్ఐ శ్రావణ్ కుమార్, ఐటీ సెల్ సిబ్బంది, వివిధ రంగాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశం

నాగర్ కర్నూల్ ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య) :

బిజినపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు చేరుకున్న కలెక్టర్ అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు.

పాఠశాలకు చేరుకున్న జిల్లా కలెక్టర్ తొలుత తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల విద్యాభ్యాసం, తరగతుల నిర్వహణ తీరును గమనించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతున్నారా, ఉపాధ్యాయులు విధులకు సక్రమంగా హాజరవుతున్నారా అనే అంశాలను తెలుసుకునేందుకు విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు.

పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, వారికి అనుకూలమైన విద్యా వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత పాఠశాల ప్రత్యేక అధికారిపై ఉందని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనంతరం కలెక్టర్ పాఠశాలలోని వంటగదిని, అక్కడి పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు భోజనం తయారు చేసే ప్రదేశంలో పరిశుభ్రత, ఆహార పదార్థాల నిర్వహణ, వంటగది పరిసరాల పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహారం తయారీ విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజూ భోజనం అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

మెనూలో పేర్కొన్న ఆహార పదార్థాలను సక్రమంగా అందించడంతో పాటు, నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని ఆదేశించారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యమైనదిగా, పౌష్టిక విలువలతో

కూడినదిగా ఉండేలా సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు.

పాఠశాల ఆవరణ, వంటగది, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు ఎక్కువ సమయం గడిపే పాఠశాల ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చెత్తాచెదారం పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని, వంటగది పరిసరాల్లో అపరిశుభ్రతకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, పాఠశాలలో వారికి అవసరమైన సదుపాయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ లోపాలను గుర్తించిన వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినులకు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, వసతి, భోజన తదితర సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న అంశంపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల అవసరాలను తెలుసుకుని, సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ వెంట బిజినపల్లి తహసీల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో కథలయ్య, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

అచ్చంపేట సబ్ డివిజనల్ ఆఫీస్, సిద్ధాపూర్‌ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్

నాగర్ కర్నూల్ ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య) :

నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపిఎస్ అచ్చంపేట సబ్ డివిజన్ ఆఫీస్ ని మరియు సిద్ధాపూర్ పోలీస్ స్టేషన్ ని వార్షిక తనిఖీలో భాగంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆఫీస్ యొక్క పరిసరాలను పరిశీలించి, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను సూచించారు, ఆఫీస్ కి మరియు పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని, వారు ఇచ్చే ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి,పారదర్శక విచారణ ద్వారా సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు, బాధితులకు సకాలంలో సహాయం అందించే విధంగా క్రింది స్థాయి అధికారులకు సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు.

అలాగే స్థానిక రౌడీషీటర్ల వివరాలను అడిగి తెలుసుకొని వారి కదలికలపై నిరంతర నిఘా ఉండే విధంగా క్రింది స్థాయి పోలీస్ ఆఫీసర్స్ కి తరచూ తెలియజేస్తూ ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ,సబ్ డివిజనల్ ఆఫీస్ మరియు సిద్ధాపూర్ పోలీస్ స్టేషన్ యొక్క రిసెప్షన్, రైటర్ మరియు ఇతర సిబ్బంది పనితీరును సమీక్షించి వారి విధులకు సంబంధించిన పలు సూచనలు చేశారు. డీఎస్పీ ఆఫీస్ లో మరియు సిద్ధాపూర్ పోలీస్ స్టేషన్లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకుంటూ, ఎలాంటి కేసులు పెండింగ్‌లో

ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి గారిని మరియు సిద్ధాపూర్ ఎస్సైని ఆదేశించారు,

ఈ తనిఖీలో డీఎస్పీ ఆఫీస్ మరియు సిద్ధాపూర్ పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల భద్రత, సిబ్బంది కనబరిచిన క్రమశిక్షణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ సిబ్బందిని అభినందించారు, ఈ కార్యక్రమంలో అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్ , తమ్రాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రయ్య , డిసిఆర్బి ఎస్ఐ రమేష్ ,అచ్చంపేట ఎస్సై నరేష్ , సిద్దాపూర్ ఎస్సై అంజయ్యతో పాటు తో పాటు అచ్చంపేట సబ్ డివిజన్ ఎస్ఐలు మరియు సిద్దాపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మెడికల్ విద్యార్థి ప్రియాంక మృతి పట్ల విద్యార్థి సంఘాల కొవ్వొత్తుల ర్యాలీ..

ప్రియాంక మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.. కుటుంబానికి రూ.3 కోట్ల ఎక్స్‌గ్రేషియా, తల్లిదండ్రులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):

మెడికల్ విద్యార్థి ప్రియాంక మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సమగ్ర విచారణ జరిపి, ఆమె మృతికి కారణమైన వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మన్, తెలంగాణ స్టూడెంట్ రెవల్యూషన్ జేఏసీ వ్యవస్థాపకుడు పోలే నరేందర్ డిమాండ్ చేశారు.

ప్రియాంక మృతికి నిరసనగా పాలమూరు యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియాంకకు నివాళులర్పించిన విద్యార్థి నాయకులు, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సందర్భంగా పోలే నరేందర్ మాట్లాడుతూ.. ప్రియాంక మృతిపై ఉన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులపై కఠిన శిక్షలు అమలు చేయాలని కోరారు.అలాగే ప్రియాంక కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, రూ.3 కోట్ల ఎక్స్‌గ్రేషియా అందించడంతో పాటు ఆమె తల్లిదండ్రులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రియాంక కుటుంబానికి తక్షణ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూ జేఏసీ కన్వీనర్ సాయి స్వేరో, పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షుడు పవన్ కుమార్, ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు సుధాకర్, ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు ఉదయ్, బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు రాజు, దళిత సంఘ రాష్ట్ర నాయకుడు అక్షయ్, గిరిజన సంఘ నాయకుడు వినయ్, బీసీ సంఘం అధ్యక్షుడు తాయప్ప, టీఆర్ఎస్వీ అధ్యక్షుడు భరత్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు...

నవాబ్‌పేట్ ఎస్ఐ హెచ్చరిక..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):

జిల్లా ఎస్పీడి. జానకి, ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సోషల్ మీడియా వేదికలపై అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకర పోస్టులు, అభ్యంతరకర కంటెంట్‌ను ప్రచారం చేసే వారిపై నవాబ్‌పేట్ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని, సామాజిక వర్గాలను కించపరిచే విధంగా, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు లేదా ఇతర వ్యక్తులపై అవమానకర, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, అభ్యంతరకర పోస్టులు పెట్టడం, వాటిని షేర్ చేయడం లేదా ఫార్వర్డ్ చేయడం చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ వి. నరేందర్ హెచ్చరించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, నిర్ధారణ లేని వార్తలు, వ్యక్తుల ప్రతిష్టకు భంగం కలిగించే పోస్టులు, ద్వేషపూరిత వ్యాఖ్యలు, వర్గాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే కంటెంట్ ప్రచారం

చేయవద్దని సూచించారు. ఇతరులు చేసిన అభ్యంతరకర పోస్టులను సైతం విచక్షణారహితంగా షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం ద్వారా చట్టపరమైన సమస్యల్లో చిక్కుకోవద్దని తెలిపారు. ప్రజలు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, ఏదైనా సమాచారాన్ని ఇతరులకు చేరవేసే ముందు దాని నిజానిజాలను నిర్ధారించుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా సోషల్ మీడియాలో వ్యవహరించే వారిని గుర్తించి, అందుబాటులో ఉన్న చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేందర్ స్పష్టం చేశారు.

మహబూబ్‌నగర్

పేటలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):

మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా నవాబుపేట మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో మండల కేంద్రంలోని పాఠశాల విద్యార్థులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలను చేతబూని దేశభక్తిని చాటుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. హర్ ఘర్ తిరంగా' స్ఫూర్తిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని, జాతీయ జెండాపై గౌరవం, దేశభక్తి ప్రతి ఒక్కరిలో పెంపొందాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జనరల్ సెక్రటరీ గణేష్ చారి, కోశాధికారి రాఘవేంద్ర, సోషల్ మీడియా కన్వీనర్ చిర్ప నరేష్, అలాగే బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి, బసవరాజ్, నరేష్, శేఖర్, శ్రీను, రమేష్, చిన్నయ్య, రాఘవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నవాబుపేట మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తి..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 12(వార్త వేదిక సూర్య):

నవాబుపేట మండలంలోని రైతులందరూ ఎరువుల అవసరం ఏర్పడే వరకు వేచి ఉండకుండా ఆగస్టు 13కు ముందే ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని నవాబుపేట మండల వ్యవసాయ అధికారి ఎంఏఓ కృష్ణ కిషోర్ సూచించారు. రైతులు ఫార్మర్ ఐడి, ఆధార్, మొబైల్ నంబర్, భూమి వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు.యాప్‌లో నమోదు లేదా వినియోగంపై ఏవైనా సందేహాలు, ఇబ్బందులు ఎదురైతే గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) లేదా ఎరువుల విక్రయ కేంద్రాలను సంప్రదించి అవసరమైన సహాయం పొందాలని ఎంఏఓ కృష్ణ కిషోర్ సూచించారు.

ఘనంగా జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):

డా. బి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం సందర్భంగా పద్మశ్రీ డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య తో పాటు అధ్యాపకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు. పఠనాసక్తిని పెంపొందించడంలో, విజ్ఞాన సమాజ నిర్మాణంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయి" అన్నారు. భారత గ్రంథాలయ రంగానికి డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఐ. ఆంజనేయులు, రిటైర్డ్ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం సేవించి ఆటో నడిపిన వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 8 మందిని గుర్తించారు. వారిని కోర్టులో హాజరుపరచగా 7 మంది ద్విచక్ర వాహనదారులకు రూ.1,000 చొప్పున జరిమానా విధించారు. మద్యం సేవించి ఆటో నడిపిన పూజారి రమేష్ (పూజారి తండా, హన్వాడ మండలం)కు కోర్టు 3 రోజుల జైలు శిక్ష విధించింది. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాల ముప్పు అధికంగా ఉంటుందని పోలీసులు తెలిపారు. ఇకపై కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగిస్తూ, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. "మద్యం సేవించి వాహనం నడపవద్దు.. మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడండి" అని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):

అమెరికా తెలుగు అసోసియేషన్ (ఆట) ఆధ్వర్యంలో కమ్యూనిటీ సర్వీస్ పురస్కారం అందుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని విబిజీరామ్ ఉద్యోగులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాల కల్పనకు ఎమ్మెల్యే చేస్తున్న కృషిని వారు ప్రశంసించారు. విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం మహబూబ్‌నగర్‌కు గర్వకారణమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శివ ప్రసాద్, సభ్యులు వెంకటేశ్వర్లు, విజయభాస్కర్, కరుణాసాగర్, విష్ణువర్ధన్ రెడ్డి, ఆనంద్, కళ్యాణి, లత కుమారి, సుజిత తదితరులు పాల్గొన్నారు.

నేర నియంత్రణకు సమర్థవంతమైన దర్యాప్తు: ఎస్పీ డి.జానకి..

పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి -- సైబర్, రోడ్డు ప్రమాదాలు, ఎన్ డి పి ఎస్ కేసులపై సమీక్ష..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):

జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ డి. జానకి, ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, ఎన్ డి పి ఎస్ కేసులు, పెండింగ్ ఎన్ బి డబ్ల్యూ ఎస్ , సీసీటీ ఎన్ ఎస్ తదితర అంశాలపై సమీక్షించారు. ప్రతి కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. పెండింగ్ కేసులను నిర్దిష్ట సమయంలో పరిష్కరించడంతో పాటు ఎన్ బి డబ్ల్యూ ఎస్ ను త్వరితగతిన అమలు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని తెలిపారు. సైబర్ మోసాలపై ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.ఎన్ డి పి ఎస్ కేసుల్లో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, సీసీటీ ఎన్ ఎస్ లో కేసుల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు.

చేయూతతో పేదలకు కొత్త ఆశలు

- వింతతువు,ఒంటరి మహిళలు,దివ్యాంగులు ,
- ఫైలేరియా,డయలిసిన్ చేనేత,గీత కార్మికులకు తొలి ప్రాధాన్యం

మోత్కూరు, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య): పేదలకు, బలైన వర్గాలకు, ఆర్థిక చేయూతనిచ్చి, సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయూత సామాజిక భద్రత పెన్షన్ పథకం క్రింద కొత్త పెన్షన్ మంజూరు ప్రక్రియను ప్రారంభించింది. ఇందుకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తుల స్వీకరణ ఆగస్టు 31 2026 వరకు కొనసాగనుంది. 2014 నుంచి పెండింగ్ లో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయడమే రాష్ట్ర ప్రభుత్వం ప్రక్కా ప్రణాళిక లక్ష్యంతో ముందుకు సాగుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తొలి దశలో అర్హత అవసరమున్న వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రభుత్వం తొలి దశలో ఏడు కీలక విభాగాలను గుర్తించింది. మహిళలుబిబి భర్తను కోల్పోయిన వితంతులు, విడాకులు తీసుకున్న / విడిపోయిన మహిళలు, దివ్యాంగులు, గీత, నేత, ఫైలేరియా, తల సేమియా రోగాలు, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు హీమోపీలితూ వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ వర్గాలలోని అర్హులైన లబ్ధిదారులందరికీ నెలవారిగా ఆర్థిక తోడ్పాటు అందించే దిశగా, ఆత్మగౌరవంతో జీవించడమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అర్హతలో ఏలాంటి మార్పులు లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి ఇదో కీలక సమాచారం. ప్రభుత్వం పర్వత ప్రమాణాలలో ఎలాంటి మార్పులు చేయలేదు. ఇది అర్హులకు ఒక పెద్ద ఊరట లాగా చెప్పవచ్చు. ప్రజా పాలన వారోత్సవాలు 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన గ్రామసభలు, ప్రజావాణి కార్యక్రమంలో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తులను ప్రభుత్వం పరిగణంలోకి తీసుకుంటుంది. గతంలో దరఖాస్తు చేసుకునే వాటిలో ఏదైనా పత్రాలు పెండింగ్లో ఉన్నవారు ఇప్పటికే దరఖాస్తు చేసుకోలేని వారు ఆగస్టు 31 వరకు దరఖాస్తు చేసుకోవడానికి ఇదొక సువర్ణావకాశం. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు, బ్యాంకు అకౌంట్, ఆదాయ ధ్రువీకరణ, ఐదు ఎకరాల భూమి ఉన్నట్లయితే పట్టాదారు పాసుపుస్తకం, భూమిలేని వారు ధ్రువీకరణ పత్రం, కుటుంబ సర్వే పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం, వికలాంగులకు సదరన్ క్యాంపు ధ్రువీకరణ, కల్లుగీత కార్మికుని ధ్రువీకరణ చేనేత కార్మికులకు ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని ఆయా మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాలలో అధికారులు సూచిస్తున్నారు.

రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి

- గొర్రెల మేకల పెంపకందారుల సంఘం

జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ

భువనగిరి రూరల్ ఆగస్ట్ 12, వార్త వేదిక సూర్య

భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో బుధవారం మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల నరసింహ మాట్లాడుతూ.. గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 4వ రాష్ట్ర మహాసభలను ఈ నెల 22, 23, 24 తేదీల్లో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా చెంగిచెర్లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1995లో సంఘం ఏర్పడినప్పటి నుంచి గొర్రెల కాపరుల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించి దన్నారు. తుమ్మచెట్లపై గొర్రెల కాపరులకు హక్కు కల్పించే 1016 జీవో, మేత కోసం ప్రభుత్వ భూములు కేటాయించే 559 జీవో సాధించడంలో సంఘం కీలకంగా పోరాడిందని తెలిపారు. గొర్రెలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు, ఇన్సూరెన్స్, ఎన్‌సీడీసీ రుణాల కోసం కూడా గతంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించామని పేర్కొన్నారు. ఈ పోరాటాల ఫలితంగానే సబ్సిడీ గొర్రెల పథకం ప్రవేశపెట్టబడిందన్నారు.నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ పథకంలో గొల్ల, కురుమలకు మరిన్ని అవకాశాలు కల్పించాలని, యువతకు గొర్రెల ఫామ్‌పెడ్ల నిర్మాణం, గొర్రెల కొనుగోలుకు ప్రత్యేక రాయితీలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గొర్రెల మేకల పెంపకందారుల సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులోనూ సంఘం నిరంతరం పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు దేవునూరి బాల్లయ్య, కార్యదర్శి పాక జహంగీర్, దొడ్డి కొమరయ్య, గొర్ల కాపరుల సంఘం అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్, సభ్యులు సోమన బాలయ్య, సోమన నగేష్, బిట్టూరి రమేష్, ర్యాకల నరసింహ, బిట్టూరి రామ్ లక్ష్మణ్, బాండ్ర రవి, గుల్లని జంగయ్య, సురేష్, సోమన శివలింగం, బీట్టూరి లక్ష్మయ్య, దేవునూరి భాస్కర్, ఓంకార్, ర్యాకల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గర్వించదగ్గ రైతు కవి గంగుల శాయిరెడ్డి

- ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జె. చిన్నారెడ్డి పాల్గొన్నరు

భువనగిరి టౌన్ ఆగస్ట్ 12, వార్త వేదిక సూర్య

భువనగిరి: తెలంగాణ ప్రాంతం నుంచి రైతు నేపథ్యంతో గొప్ప కవిత్వాన్ని అందించిన ఘనత కాపుబిడ్డ కవి గంగుల శాయిరెడ్డికే దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జె. చిన్నారెడ్డి అన్నారు.తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో భువనగిరి పరిసర గ్రామమైన రామకృష్ణాపురంలోని అమేయ కృషి వికాస కేంద్రంలో నిర్వహించిన 'కాపుబిడ్డ' సాహిత్య సమాలోచన వ్యాస సంపుటి ఆవిష్కరణ కార్యక్రమానికి డాక్టర్ జె. చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.తెలంగాణ ప్రాంతానికి సాహిత్యపరంగా సురవరం ప్రతాపరెడ్డి వంటి మహనీయులు ఎంతో కృషి చేసి గొప్ప గుర్తింపును తీసుకొచ్చారని ఆయన అన్నారు. ఆంధ్ర మహాసభలు కొనసాగుతున్న కాలంలో గంగుల శాయిరెడ్డి రచించిన కవిత్వాన్ని 'కాపుబిడ్డ'గా పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు. మరుగున పడుతున్న ఇలాంటి విలువైన సాహిత్యాన్ని సాహిత్య సదస్సుల ద్వారా వెలుగులోకి తీసుకురావడంతో పాటు పుస్తకంగా ప్రచురించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా 'కాపుబిడ్డ' సాహిత్య సంపుటిని రూపొందించడంలో కృషి చేసిన ఆచార్య గంటా జలంధర్‌రెడ్డిని డాక్టర్ జె. చిన్నారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమేయ కృషి వికాస కేంద్రం నిర్వాహకులు జిట్టా బాలరెడ్డి, జ్యోతి దంపతులు, భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, నాయకులు ప్రమోద్ కుమార్, రమేష్, నాగ భూషణం, వివేరా వెంకటరెడ్డి, రామకృష్ణాపురం సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, సిద్ధగౌని సుదర్శన్, భరత్ కుమార్, సంజీవ్ కుమార్ రెడ్డి, అజయ్ యాదవ్, శివాజీ, అమృతరెడ్డి, మంత్రి మల్లేష్, గంగుల శ్రీనివాస్ రెడ్డి, శాయిరెడ్డి అల్లుడు కొండల్‌రెడ్డి తదితర కుటుంబ సభ్యులు, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

చౌటుప్పల్ ఆగస్టు 12 వార్తా వేదిక సూర్య : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్యవైశ్య సంగం ఆధ్వర్యంలో 16 నెలలుగా అమావాస్య రోజున అన్నదానకార్యక్రమం ఘనంగా నిర్వహించుచున్నారు. బుధవారం ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త సోమవరపు సత్తయ్య గుప్త విచ్చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడారు. అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమం చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంగం మండలాధ్యక్షుడు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త తడకమల శ్రీనివాస్ గుప్తా దాచేపల్లి రాజు దాచేపల్లి విజయ్ గట్టు ప్రభాకర్ దాచేపల్లి శ్రీనివాసులు గట్టు రఘురాములు అంటి సీతారాములు నీలా సత్యనారాయణ నీల రమేష్ మంచి కంటి రమేష్ సముద్రాల సత్యనారాయణ కేశవులు వీరబ్రహ్మ శోభన్ బాబు గుండ్ల జనార్దన్ గుడిపాటి రవి ప్రసాద్ మంచి కంటి శంకర్ సముద్రాల శీను సింగిడికొండ శీను మురాచెట్టి వికాస్ తదితరులు పాల్గొన్నారు.

నీట్‌లో 645 ర్యాంక్ సాధించిన విద్యార్థినీకి సన్మానం

మోత్కూరు, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య): మోత్కూరు పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియంలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదువుకున్న ఆ పాఠశాల పూర్వ విద్యార్థి కుకునూరు స్వాతికారెడ్డి ఇటీవల నీట్ విడుదలైన పరీక్ష ఫలితాలను 645వ ర్యాంక్ సాధించింది. బుధవారం ఈ మేరకు ఆ విద్యార్థిని స్వాతికా రెడ్డి తోపాటు వారి తల్లిదండ్రులైన కుకునూరు జ్యోతి, విష్ణువర్ధన్ రెడ్డిలను ఆ పాఠశాల ఆవరణంలో యాజమాన్యం ఘనంగా పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ పసలవిజయ మరియన్న,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆగస్టు 12 న అందరికీ పెన్షన్ల కొరకు ధర్నా ను జయప్రదం చేయండి

- గోశిక కరుణాకర్ సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి

చౌటుప్పల్ ఆగస్టు 11 వార్తా వేదిక సూర్య : చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని అర్హులైన పేదలందరికీ అన్ని రకాల పెన్షన్లు ఇవ్వాలని ఆగస్టు 12న మున్సిపల్ కార్యాలయం ముందర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ కోరింది. ఈ సమావేశంలో మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న అభివృద్ధి మాత్రం శూన్యం గానే ఉందని అన్నారు. ఎన్నికల ముందర ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కనీసం అన్ని రకాల పెన్షన్లు ప్రకటించి పేదలను ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడ దాటినాక ఓడ మల్లయ్య ఓడ దాటాక బోడ మల్లయ్య అన్న రీతిలోనే ఉందని విమర్శించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో మీ పేద ప్రజలకు అన్ని రకాల పెన్షన్లు ఇవ్వాలని ఆగస్టు 12న ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయం ముందర ధర్నాలు జయప్రదం చేసి పెన్షన్ల కొరకై పోరాడాల్సిన సమయం విచ్చేసిందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, సిపిఎం నాయకులు బండారు నరసింహ, గోపగోని లక్ష్మణ్ గౌడ్, ఎండి ఖయ్యూం,ఆకుల ధర్మయ్య, తూర్పునూరి మల్లేశం, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బాతరాజు దశరథ, బొడ్డు రాజు, గుణమోని ఐలయ్య, బొమ్మకంటి కృష్ణ, పాల్గొనడం జరిగింది.

నూతన ఎస్ఐకి ప్రెస్ క్లబ్ ప్రతినిధుల శుభాకాంక్షలు

మోటకొండూరు, ఆగస్టు 12(వార్త వేధిక నూర్య):- మోటకొండూరు మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన బి. కుమారస్వామి యాదవ్‌ను మోటకొండూరు ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐని కలిసిన ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై వారు కాసేపు చర్చించారు. మండల పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో మరియు ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడంలో పత్రికా రంగం తరపున తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని జర్నలిస్టులు ఎస్ఐకి వివరించారు. దీనిపై ఎస్ఐ కుమారస్వామి యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ.. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, పోలీసులు మరియు మీడియా సమన్వయంతో పని చేస్తే సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మోటకొండూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చామల మహేందర్ రెడ్డి (వార్త), ప్రధాన కార్యదర్శి గుర్రాల నాగరాజు (జనం సాక్షి), సంయుక్త కార్యదర్శి సుధగాని నవీన్ గౌడ్ (మన తెలంగాణ), సహాయ కార్యదర్శి కోల పరుశురాములు (నేటి వాస్తవాలు) తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి కారు బోల్తా.. తృటిలో తప్పిన పెను ప్రమాదం

- ముత్తిరెడ్డిగూడెం - కొండాపురం మధ్య మూలమలుపు వద్ద ఘటన
- అద్దాలు ధ్వంసం.. సురక్షితంగా బయటపడిన ప్రయాణికులు
- సూచిక బోర్డులు లేకపోవడం వల్లే ప్రమాదాలంటున్న స్థానికులు

మోటకొండూరు, ఆగస్టు 12 (వార్త వేధిక సూర్య):- యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, కొండాపురం గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారి మూలమలుపు వద్ద బుధవారం ఓ కారు అదుపుతప్పి బోల్తా పడింది. రాయగిరి వైపు నుంచి ఆత్మకూరు వైపుకు వేగంగా వస్తున్న సమయంలో మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ఘటన చోటుచేసుకుంది.

సురక్షితంగా బయటపడిన ప్రయాణికులు....

బోల్తా పడిన ప్రమాదంలో కారు ముందు భాగం, అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఘటన జరిగిన సమయంలో కారులో ఆత్మకూరు మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. అదృష్టవశాత్తూ వారికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. కారులో ఉన్నవారు సురక్షితంగా బయటపడటంతో ప్రాణాపాయం తప్పింది.

సూచిక బోర్డులు కరువు.. నిత్యం ప్రమాదాలు ....

కారు అతివేగంగా నడపడం ఒక కారణమైతే.. ప్రమాదకరమైన మూలమలుపు వద్ద ఎలాంటి సూచిక (హెచ్చరిక) బోర్డులు లేకపోవడం ప్రధాన కారణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు ఇక్కడ మలుపు ఉన్నట్లు ముందస్తుగా తెలియకపోవడం వల్లే తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వారు వివరిస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, ప్రమాదాలు జరగకుండా మలుపుల వద్ద సూచిక బోర్డులు, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాగా, స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

బునాదిగాని కాలువ పూర్తి చేసే వరకు పోరాటం ఆపేది లేదు

- సీపీఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్

భువనగిరి టౌన్ ఆగస్ట్ 12, వార్త వేదిక సూర్య :

భువనగిరి: బునాదిగాని కాలువ ధర్మారం కాలువ నిర్మాణాన్ని పూర్తి చేసి మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు (ఎం), బీబీనగర్, భువనగిరి మండలాల రైతాంగానికి సాగునీరు అందించడంలో పాలకులు గత రెండు దశాబ్దాలుగా నిర్లక్ష్యం చేస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ విమర్శించారు.బుధవారం భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో సీపీఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యండి జహంగీర్ మాట్లాడుతూ.. 2005లో బీబీనగర్ మండలం మక్త అనంతారంలో శంకుస్థాపన చేసిన బునాదిగాని కాలువకు 20 సంవత్సరాలు గడిచినా పూర్తిస్థాయిలో నిర్మాణం జరగలేదన్నారు. 98 కిలోమీటర్ల పొడవైన కాలువలో ఇప్పటివరకు కేవలం 25 కిలోమీటర్లు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు.

మక్త అనంతారం నుంచి అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు కాలువను ఎప్పుడు పూర్తి చేస్తారో పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాలువ నిర్మాణానికి కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయకపోవడంతో పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని ఆరోపించారు.భూసేకరణ విషయంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారుల వైఖరి ఉదాసీనంగా ఉందని జహంగీర్ విమర్శించారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించడంలోనూ తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. ప్రభుత్వం వెంటనే బునాదిగాని కాలువ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించి, భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరారు.ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 29, 30, 31 తేదీల్లో భువనగిరి నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర, 31వ తేదీన హైదరాబాద్‌లో మహా ధర్నా నిర్వహించనున్నట్లు జహంగీర్ తెలిపారు. రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు బొల్లెపల్లి లీల, మోటె ఎల్లయ్య, కొండపురం యాదగిరి, కళ్లెం లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

సమరశీల విద్యార్థి ఉద్యమాల రథసారథి ఏఐఎస్ఎఫ్

ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు కట్టెల లింగస్వామి

చౌటుప్పల్ ఆగస్టు 12 వార్తా వేదిక సూర్య: భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో వీరోచిత పోరాటాలు చేసిన ఘనత జాతీయ మొట్టమొదటి విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ది అని ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు కట్టెల లింగస్వామి అన్నారు. బుధవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 90 వార్షికోత్సవం సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ పరాయి పాలన నుండి భారతదేశాన్ని విముక్తి చేయాలని విద్యార్థులను చైతన్యపరిచి ఐక్యంగా పోరాడటం లో ఏఐఎస్ఎఫ్ ప్రముఖ పాత్ర వహించిందని, స్వాతంత్రం మా జన్మ హక్కు అనే నినదిస్తూ అనేకమంది ఏఐఎస్ఎఫ్ నాయకులు స్వాతంత్రం కోసం అమరులయ్యారని వారు పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో భారతదేశవ్యాప్తంగా ఒకే నిర్ణయం తీసుకొని రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా జాతీయస్థాయిలో కొట్లాడి రాష్ట్రం సాధించడంలో ఏఐఎస్ఎఫ్ పాత్ర మరువలేనిదని వారు అన్నారు.అనేకమంది మహనీయులు ఏఐఎస్ఎఫ్ లో ఓనమాలు నేర్చుకొని దేశానికి ప్రధాన మంత్రులుగా, వివిధ రంగాల్లో గొప్ప వ్యక్తులను ఈ సమాజానికి అందించిన చరిత్ర ఏఐఎస్ఎఫ్ కి ఉంది అని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారంతోపాటు, సమాజంలో జరుగుతున్నటువంటి పలు అంశాలపై పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం విద్యార్థి భగవాన్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు కొండూరు వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ దాసరి మనోహర్, బద్దుల అజయ్ కుమార్, దాసరి శివ , నీళ్ల ప్రణీత్, ఉబ్బు సాయి,బేధరకోట వినయ్, భాస్కర్, నవీన్,శంషాద్దీన్,రామ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

మోత్కూరు, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య): ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరానికి సరికొత్త యూనిఫామ్స్ అందజేసింది. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులందరికీ నూతన యూనిఫామ్ దుస్తులను ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖను ఆదేశించగా బుధవారం ఈ మేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నూతన దుస్తులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఇండ్ల రాంప్రసాద్, అంజయ్య,జయశ్రీ,స్వప్న, విమల, ప్రవీణ్, రవికుమార్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 85
గురువారం
ఆగస్టు, 13, 2026

యాదాద్రి భువనగిరి

పల్లెర్ల పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

ఆత్మకూరు (ఎం), ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన విద్యా సంవత్సరం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాం దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్ హాజరై విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షునిగా కొండూరు రమేష్

వలిగొండ, ఆగస్టు 12 (వార్తా వేదిక సూర్య) :వలిగొండ మండల కేంద్రంలో బుధవారం మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ నూతన కమిటీ కమిటీని ఎలక్షన్ కమిటీ సభ్యులు జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని గణేశ్ , అప్పం అంబరీష , కొంపల్లి విజయ్ కుమార్, తాటి రమేష్ , బల్లెపు కృష్ణ ల ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ ఎన్నికలలో గౌరవ అధ్యక్షులుగా బొమ్మగాని వెంకటేష్, అధ్యక్షులుగా కొండూరు రమేష్, ఉపాధ్యక్షులుగా జువ్వగాని సుమన్, ప్రధాన కార్యదర్శిగా అవనగంటి శ్రీరామ్, కోశాధికారిగా బెల్లపు కృష్ణ సామి, సహాయ కార్యదర్శిగా మిర్యాల వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా చిట్టబోయిన తిరుమలేష్, కుటుంబ భరోసా ఇంచార్జ్ కొంపల్లి విజయకుమార్, కార్యవర్గ సభ్యులుగా వేలిమినేటి రమేష్, గుండు ఉదయ్ కుమార్,దంతూరు వెంకటేష్,బద్దం అయ్యప్ప లను మండల కమిటీ సభ్యులందరి ఓటు హక్కుతో నూతన కమిటీగా ఎన్నుకున్నారు.

రోడ్డును కబ్జా చేసిన కౌన్సిలర్ పై చర్యలు తీసుకోవాలి

యాదగిరిగుట్ట పట్టణ బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి డిమాండ్...

యాదగిరిగుట్ట ఆగష్టు12 (వార్త వేదిక సూర్య) : యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో రెండవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ బూడిద మధు యదేచ్ఛగా రోడ్డును కబ్జా చేశారని ఆయనపై మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు తక్షణమే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి నాలుగో వార్డులో కబ్జాకు గురైన రోడ్డు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల ఇండ్ల వారిని కలిసి అక్కడ రోడ్డు ఉందా ? లేదా ? అనే విషయంపై ఆరా తీశారు . వారి వద్ద ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ బూడిద మధు అధికార పార్టీ అండతో నాలుగో వార్డులో రోడ్డును కబ్జా చేసి లక్షలాది రూపాయల విలువైన స్థలాన్ని ఆక్రమించారని విమర్శించారు. అక్కడ రోడ్డు ఉన్నప్పటికీ లేఔట్ లో రోడ్డు చూపిస్తున్నప్పటికీ దొడ్డిదారిలో డాక్యుమెంట్లు తయారు చేయించుకుని ఆ స్థలం తనదని చెబుతున్నారని ఇది సరి అయింది కాదని అన్నారు.. లేకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ముట్టడించి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన ఫోన్లో మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడారు. రెండవ వార్డ్ కౌన్సిలర్ బూడిద మధు నాలుగవ వార్డులో రోడ్డు కబ్జా చేస్తుంటే మీరేం చేస్తున్నారు ? అంటూ ఆయన ప్రశ్నించారు. ఈ అంశంపై విచారణ జరుపుతున్నామని, తగిన ఆధారాలు సేకరించి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ పాపట్ల నరహరి కి ఫోన్లో తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేబోయిన వీరేష్ యాదవ్, కల్వకొలను సతీష్ బట్, రాచకొండ శ్రీనివాస్, భిక్షాల ఎల్ల స్వామి, మాటూరి బాలయ్య గౌడ్, ఎస్.కె నజీర్, సిహెచ్ చిరంజీవి, బండి వాసు, విజయ్ , సర్దార్ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులతోపాటు అక్కడి కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భారతీయులకు దేశభక్తి పెంపొందించుటకు ఎంతో దోహదం

- బిజెపి జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్

తుర్కపల్లి ఆగస్టు 12 వార్తా వేదిక సూర్య జాతీయ జెండాను ఎగరవేసి దేశం పట్ల తమ గౌరవాన్ని చాటాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా భారీ తెలంగాణ ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా పాలసీ రీసెర్చ్ రాష్ట్ర కన్వీనర్ సురివి శ్రీనివాస్ గౌడ్లు మాట్లాడుతూ ఆర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రతి భారతీయుడులో దేశభక్తి జాతీయ ఐక్యత సమాధిలతను పెంపొందించే గొప్ప కార్యక్రమం అని అన్నారు. స్వతంత్రం కోసం మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని కోరారు .ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా మీడియా కో-కన్వీనర్ భానోత్ శంకర్ నాయక్, రాష్ట్ర ట్రేడర్స్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందుకూరి చల్మయ్య, రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యవర్గ సభ్యులు చాంద్ పాషా , జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు ఆకుల రమేష్,భానోత్ శేత్రు నాయక్,గొర్ల రామచంద్రం, గుండెబోయిన మల్లేశం, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లూ నర్సింహ యాదవ్, జిల్లా యువ మోర్చా కార్యదర్శి మేకల పాండు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి భినారం కనకయ్య, మండల ఉపాధ్యక్షుడు తాటికొండ నర్సింలు ఆకుల భాస్కర్, వజ్రోజు బాలకృష్ణ,మైసయ్య ,బత్తుల అనీల్ కుమార్, రాము నాయక్, బర్మా జంగయ్య, గదే కృష్ణ, వెంకట్ రెడ్డి , ప్రవీణ్,బొడ్డెలి శ్రీను, కనుగంటి భాను, ఇమ్మేష్,తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు అన్ని గ్రామాల్లో ఉదయం మార్నింగ్ వాక్

- నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథరాజు పిలుపు

మోటకొండూరు, ఆగస్టు 12 (వార్త వేదిక సూర్య):.ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలన్న ఆదేశాల మేరకు మోటకొండూరు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం (రేపు) ఉదయం 7 గంటల నుంచి రెండో రోజు 'మార్నింగ్ వాక్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

గడపగడపకూ వెళ్లి అవగాహన కల్పించాలి

ఈ మార్నింగ్ వాక్ ద్వారా నాయకులు, కార్యకర్తలు గడపగడపకూ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని ఆయన సూచించారు. పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా వారికి తగిన మార్గదర్శకత్వం చేస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రస్తుత మరియు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు ఉదయాన్నే ఈ కార్యక్రమంలో పాల్గొని మార్నింగ్ వాక్ను విజయవంతం చేయాలని రఘునాథరాజు పిలుపునిచ్చారు.

సిపిఐ ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర

వలిగొండ :ఆగస్టు 12 (వార్తావేబిక సూర్య)

భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపులో భాగంగా "బద్లావ్ జరూరి హై-మార్చు కావాలి" అనే నినాదంతో వలిగొండ మండల సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 12, 13 తేదీలలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రను సిపిఐ జిల్లా కార్యదర్శి దుప్పెల్లి గ్రామంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ వలిగొండ మండల వ్యాప్తంగా ఆగస్టు 12,13 తేదీలలో ప్రచార జాతలో గ్రామ గ్రామాన తిరుగుతూ బిజెపి అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో తీసుకెళ్తూ వారిని చైతన్య పరుస్తూ బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా భారతదేశ వ్యాప్తంగా సిపిఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో ప్రచార జాతాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి నయీమ్,మండల కార్యవర్గ సభ్యులు పోలేపాక యాదయ్య, పులిపల్ముల మల్లేశం,నరిగే యాదయ్య, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్,దుపెల్లి గ్రామ సర్పంచ్ జావిద్ పాష, గ్రామశాఖ కార్యదర్శి కట్ట యాదగిరి, సలిగంజి కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి స్ఫూర్తితో యువత నడవాలి

- సీతారాం ఏచూరి స్ఫూర్తితో
విద్యా కాషాయకరణకి వ్యతిరేకంగా పోరాడుదాం
- నలంద డిగ్రీ కళాశాలలో
కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి కార్యక్రమం

చౌటుప్పల్ ఆగస్టు 13 వార్తా వేదిక సూర్య : కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలు, విద్యార్థి ఉద్యమానికి ఆయన చేసిన సేవలు నేటి యువతకు మార్గదర్శకమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకురాలు మేడబోయిన మమత అన్నారు.కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా నలంద డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకురాలు మేడబోయిన మమత హాజరై సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేడబోయిన మమత మాట్లాడుతూ, సీతా రాం ఏచూరి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, విద్యార్థి ఉద్యమం నుంచి ఎదిగి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల ఘటన సందర్భంగా విద్యార్థుల హక్కులు, విశ్వవిద్యాలయ స్వయం ప్రతిపత్తి, విద్యార్థులపై జరుగుతున్న అణచివేత వంటి అంశాలపై ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారని గుర్తుచేశారు.విద్య అనేది వ్యాపార వస్తువు కాదని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని సీతారాం ఏచూరి తన రచనలు, ప్రసంగాల ద్వారా స్పష్టం చేశారని అన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి, అన్యాయాన్ని ఎదిరించాలి, శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలి, కులం--మతం పేరుతో జరిగే విభజనలను తిరస్కరించాలి, ప్రజాస్వామ్యాన్ని మరియు లౌకిక విలువలను కాపాడాలి --- ఇదే సీతారాం ఏచూరికి నిజమైన నివాళి అని మమత అన్నారు.ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ, సీతారాం ఏచూరి జీవితం విద్యార్థి ఉద్యమానికి ఒక పాఠశాల వంటిదన్నారు. విద్యార్థుల సమస్యలపై పోరాడటంతో పాటు దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక విలువలను పరిరక్షించేందుకు ఆయన జీవితాంతం పోరాడారని అన్నారు.నేటి యువత సోషల్ మీడియా పరిధికే పరిమితం కాకుండా సమాజంలోని సమస్యలను అధ్యయనం చేసి, విద్యార్థుల హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఫీజుల భారాన్ని తగ్గించడం, పెండింగ్ స్కాలర్షిప్లు--ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయించడం, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, విద్యార్థులకు భద్రమైన విద్యా వాతావరణం కల్పించడం వంటి సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.సీతారాం ఏచూరి మరణం భారత వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక ఉద్యమాలకు తీరని లోటని, ఆయన చూపిన మార్గంలో విద్యార్థులు, యువత ముందుకు సాగడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని నాయకులు అన్నారు."ప్రశ్నించే విద్యార్థి... పోరాడే విద్యార్థి... సమాజాన్ని మార్చే శక్తి."కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాల సాధన కోసం విద్యార్థి యువత ముందుకు సాగాలి.ఈ కార్యక్రమంలో ఖఖీ× మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సృజన మండల నాయకులు మల్లేష్ , అరవింద్, ఆకాష్, మోనోర్ కళాశాల విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారత గ్రంథాలయ శాస్త్ర పితామహుడుగా ప్రసిద్ధిగాంచిన ఎస్.ఆర్. రంగనాథన్ జయంతి

రామన్నపేట ఆగస్టు 12 (వార్తా వేదిక సూర్య)

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథపాలకుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్ష వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ భారతదేశంలో గ్రంథాలయాల స్థాపన కోసం, వాటి అభివృద్ధి కోసం రంగనాథన్ జీవితాంతం పాటుపడ్డారని అన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అటువంటి వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రంథపాలకులు డాక్టర్ రాచమళ్ళ శ్రీను మాట్లాడుతూ లండన్ విశ్వవిద్యాలయంలో గ్రంథాలయ శాస్త్రాన్ని అభ్యసించిన రంగనాథన్ భారతదేశానికి తిరిగి వచ్చి గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడని అన్నారు. గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్.రత్నమంజుల, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.కిషన్, ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.లక్ష్మీనీలిమతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

అక్రమంగా నిర్వహిస్తున్న క్రషర్ నిర్మాణ పనులు ఆపాలని రైతుల ఆందోళన

వలిగొండ: ఆగస్టు 12(వార్తా వేదిక సూర్య) : వలిగొండ మండలంలోని పహిల్వాన్పూర్ గ్రామంలో పంట పొలాల మధ్య క్రషర్ మిషన్ ఏర్పాటుకు గ్రామపంచాయతీ పాలకవర్గం అనుమతి ఇవ్వడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా క్రషర్కు అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నిస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎలిమినేటి జంగారెడ్డి, శ్రీశైలం రెడ్డి, సత్తిరెడ్డి సునీత, మల్లారెడ్డి కలమ్మ, వెంకట్ రెడ్డి విమల, మోహన్ రెడ్డి పద్మ, శ్రీనివాస్ రెడ్డి, అంజమ్మ, బుచ్చిరెడ్డి లక్ష్మి, దుబ్బ రమేష్, బాల నర్సమ్మ, పల్లపు అంజమ్మ, శీను కనకమ్మ, సత్తిరెడ్డి వెంకట్రెడ్డి, జంగారెడ్డి, మిటకానికి కిరణ్ రెడ్డి, దుర్గమ్మ, సరిత, శారద, వట్టిపల్లి స్వామి, పైల మోహన్ రెడ్డి, పైల మల్లమ్మ, పల్లపురి రాములు, యాదయ్య, జలంధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి అండమ్మ, లక్ష్మమ్మ, వనగంటి నరేష్, బండారి లక్ష్మమ్మ, ఏనుగు లింగారెడ్డి, మద్ది పుట్టారెడ్డి, భారతమ్మ, శ్యామల రమేష్, పైలజ, సుజాత, పల్లపు నరసింహ, పద్మ, మంగమ్మ తదితర రైతులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **Emailld:vaarthavedhikasurya2025@gmail.com**